News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :207 | ఖమ్మం | గురువారం , సెప్టెంబర్ 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హైదరాబాద్ రేవ్ పార్టీలో జూనియర్ ఆర్టిస్టులు..



నగరంలో మాదకద్రవ్యాల కట్టడికి పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నపటికీ కొందరు గుట్టు చప్పుడు కాకుండా రేవ్ పార్టీలు, డ్రగ్స్ స్మగ్లింగ్ అంటూ కలకలం సృష్టిస్తున్నారు. కాగా తాజాగా హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి పరిసరం ప్రాంతంలో ఉన్నటువంటి ఓ అపార్ట్మెంట్ లో రేవ్ పార్టీ సంఘటన వెలుగులోకి వచ్చింది.
పూర్తి వివిరాల్లోకి స్థానిక నగరంలోని గచ్చిబౌలిలోని ఆలయి బలయి చౌరస్తాలో ఓ అపార్ట్మెంట్ లో బర్త్డే పార్టీ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే గచ్చిబౌలి సీఐ

వివరాలు 2లో..



# అక్రమ నిర్మాణాలు అన్నింటినీ కూల్చేస్తాం..
# వెనక్కి తగ్గేది లేదు

### మీకు మీరుగా తప్పుకుంటేనే గౌరవం.. బడాబాబులకు సీఎం రేవంత్ హెచ్చరిక

- అక్రమ నిర్మాణాలను కూల్చేయడం తప్పదన్న సీఎం
- కోర్టుల్లోనూ పట్టువిడవకుండా పోరాడతామని వెల్లడి
- తెలంగాణ పోలీస్ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్ లో సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇవాళ (సెప్టెంబర్ 11) శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఎస్సైల ఔట్ పాసింగ్ పరేడ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సైల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైడ్రా కూల్చివేతలపై స్పందించారు. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలు అన్నింటినీ కూల్చేస్తామని.. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ సిటీలో చెరువుల పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతామని.. ఈ విషయంలో ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని తేల్చి చెప్పారు.

వివరాలు 2లో..

### ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పై నిరుద్యోగులకు ప్రస్తుతం ఎలాంటి అనుమానాలు లేవని రేవంత్ రెడ్డి చెప్పారు. కమిషన్ పారదర్శకంగా పనిచేస్తోందని, వరుస గా నోటిఫికేషన్లు జారీ చేసి నియామ కాలను వివాదరహితంగా పూర్తిచేస్తోం దని వివరించారు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో 35 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

## గోదావరి@50.6

- భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతిని పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భద్రాచలం వద్ద 50 అడుగులు దాటిన నీటిమట్టం
- కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక
- దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని సూచన



భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల వరద ఉద్ధృతిని పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీటిని బయటకు తోడే ప్రక్రియ, కరకట్ట వద్ద వరద ఉద్ధృతి, నూతన కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు.ఆ తర్వాత ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వ్యవసాయ, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు.
మరోవైపు, రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం నీటిమట్టం 15.80 మీటర్లుగా నమోదైంది. 15.83 మీటర్ల వద్ద రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. గోదావరి భారీ వరద కారణంగా ఛత్తీస్‌గఢ్-తెలంగాణ రహదారిని మూసివేశారు.

## నన్ను చూడగానే నందిగం సురేశ్ ఏడ్చాడు



- నందిగం సురేశ్ ను గుంటూరు జైల్లో పరామర్శించిన జగన్
- నందిగం సురేశ్ తో ఏం మాట్లాడిందీ వెల్లడించిన జగన్
- దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## మార్చి నాటికి యాదాద్రి ప్లాంట్‌లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలి



- యాదాద్రి పవర్ ప్లాంట్‌పై అధికారులతో భట్టివిక్రమార్క సమీక్ష
- భూమిని ఇచ్చిన వారిలో అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలని సూచన
- నిర్వాసితులకు త్వరగా పరిహారం చెల్లించాలన్న భట్టివిక్రమార్క

వివరాలు 2లో..

## హైడ్రా పేరుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు



- అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ చచ్చిపోయిందని ఆగ్రహం
- హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని మండిపాటు
- కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరగలేని పరిస్థితి ఉందని వ్యాఖ్య

వివరాలు 2లో..



## జగన్ కోర్టుకు రావాల్సిందే

- పాస్‌పోర్టుకు ఎన్వోసీ విషయంలో పూచీకత్తు సమర్పించాల్సిందే
- తేల్చిచెప్పిన హైకోర్టు
- విజయవాడ ప్రత్యేక కోర్టు షరతు విషయంలో జోక్యానికి నిరాకరణ

పాస్‌పోర్ట్‌కు నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) జారీ విషయంలో తమ ముందు హాజరై రూ.20 వేల సొంత పూచీకత్తు సమర్పించాలని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆదేశిస్తూ విజయవాడ ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యేలపై కేసులను విచారించే న్యాయస్థానం) విధించిన షరతు విషయంలో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు ఎవరైనా కట్టుబడి

వివరాలు 2లో..

## కళ్లెదుటే కష్టం కొట్టుకుపోయింది

### కేంద్ర బృందానికి అన్నదాతల మొర



కళ్లెదుటే తమ కష్టం కొట్టుకు పోయిందని కృష్ణాజిల్లా వరద బాధితులు కేంద్రబృందానికి మొరపెట్టుకున్నారు.
వరదలకు దెబ్బతిన్న పంటల ను పరిశీలించేందుకు కేంద్ర బృందం బుధవారం కృష్ణాజి ల్లాలో పర్యటించింది. పెనమ లూరు మండలంలోని యన మలకుదురు, చోడవరం, పెదపులిపాక గ్రామాలతో పాటు కంకిపాడు

వివరాలు 2లో..

## దానం నాగేందర్ బిచ్చగాడు... కడియం శ్రీహరి మోసగాడు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఉప ఎన్నికలు వస్తాయని భయపడుతున్నారన్న ఎమ్మెల్యే
- హైకోర్టు ఇచ్చిన గడువులోగా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న పాడి కౌశిక్ రెడ్డి
- కేసీఆర్ వద్ద బ్యాగులు తీసుకొని సాయంత్రానికల్లా కడియం కాంగ్రెస్‌లో చేరారని ఆరోపణ

పూటకో పార్టీ మార్చే దానం నాగేందర్ బిచ్చగాడు... చీటర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలంటూ కేపీ వివేకానందతో కలిసి ఆయన అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులను కలిశారు.

వివరాలు 2లో..

## అటవీ వనరుల రక్షణలో ప్రాణత్యాగం చేసిన వారికి నివాళులు అర్పిస్తున్నా

- జాతీయ అటవీ అమరవీరుల దినం
- అటవీ వనరుల రక్షణలో ప్రాణత్యాగం చేసిన వారికి పవన్ నివాళులు
- అమూల్యమైన సహజ సంపదను కాపాడుకునేలా ప్రతిజ్ఞ చేద్దామని పిలుపు



జాతీయ అటవీ అమరవీరుల దినం అని ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. అటవీ వనరుల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన వారికి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. బిష్ణోయ్ తెగ త్యాగాన్ని స్మరించుకుంటూ అటవీ అమరవీరుల దినం జరుపుకుంటున్నామని పవన్ పేర్కొన్నారు. ఏపీలో ఎర్రచందనం, శ్రీగంధం వంటి విలువైన వృక్ష జాతులు ఉన్నాయని వెల్లడించారు. అత్యంత అరుదైన వన్యప్రాణులకు ఆవాసం మన అటవీ క్షేత్రాలు అని వివరించారు. అమూల్యమైన అటవీ సహజ సంపదను కాపాడుకునేలా ప్రతిజ్ఞ చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## చట్టం.. చదరంగం కాదు

- నిజాయతీతో.. సదుద్దేశంతో కోర్టుకు రావాలి
- ఐఎంజీ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు కారణాలు చూపలేకపోయారు
- ఇప్పటికే తేల్చిన అంశాలపై రాజకీయ ప్రత్యర్థిని లక్ష్యంగా చేసుకోవడాన్ని అంగీకరించలేం
- విజయసాయిరెడ్డి తదితరుల పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు



ఉమ్మడి రాష్ట్రంలో 1994 నుంచి 2004 వరకు చంద్రబాబు హయాంలో జరిగిన పాలనపై అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి.. ఆ తర్వాత ఆయన భార్య వై.ఎస్.విజయమ్మ, విజయసాయిరెడ్డి, కాంగ్రెస్ నేతలు పిటిషన్లపై పిటిషన్లు, కేసులపై కేసులు దాఖలు చేస్తూ చంద్రబాబును ఇరికించాలని చేసిన అన్ని ప్రయత్నాలను న్యాయస్థానాలు తోసిపుచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో జరిగిన భూ కేటాయింపులపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని

వివరాలు 2లో..

# చట్టం.. చదరంగం కాదు

- మొదటి పేజి తరువాయి

వై.ఎస్.విజయమ్మ చేసిన ప్రయత్నాలను హైకోర్టు, సుప్రీంకోర్టులు తప్పుపట్టాయి. ఏలేరు స్కాం పేరుతో జస్టిస్ సోమశేఖర కమిషన్‌ను ఏర్పాటు చేసి చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. చంద్రబాబుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన అన్ని కేసులను న్యాయస్థానాలు కొట్టివేయగా.. 2012లో విజయసాయిరెడ్డి జైలు నుంచి దాఖలు చేసిన పిటిషన్‌నూ తెలంగాణ హైకోర్టు తాజాగా కొట్టివేసింది. రాజకీయ కక్షసాధింపుతో దాఖలు చేసిన పిటిషన్‌లను అనుమతించలేమని, వాటిని ప్రజాప్రయోజన వ్యాజ్యాలుగా పరిగణించలేమని పేర్కొంది.

ఈనాడు, హైదరాబాద్: ఐఎంజీ పేరుతో క్రీడాభివృద్ధి నిమిత్తం హైదరాబాద్ గచ్చిబౌలి, రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలలో 850 ఎకరాల భూకేటాయింపులతోపాటు 2003లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలంటూ విజయసాయిరెడ్డి, న్యాయవాది టి.శ్రీరంగారావు, ఏబీకే ప్రసాద్ దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. 2012లో దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని అధికరణ 226 కింద విచక్షణాధికారంతో న్యాయస్థానం ఆదేశాలు జారీచేయాలంటే కోర్టును ఆశ్రయించే వ్యక్తి నిజాయతీతో, సదుద్దేశంతో ఉండాలని, ఎలాంటి వాస్తవాలను దాచరాదని హైకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. న్యాయప్రక్రియ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. చట్టం చదరంగం ఆట కాదని.. వాస్తవాలతో కోర్టుకు రావాల్సి ఉందని స్పష్టం చేసింది. గతంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వై.ఎస్.విజయమ్మ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో, అనంతరం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన క్రిమినల్ కేసులోనూ ఐఎంజీ భారత అకడమీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూముల కేటాయింపు విషయం ఉన్నా.. దీన్ని ప్రస్తావించకుండా విజయసాయిరెడ్డి తదితరులు ఈ వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు కోరుతూ పిటిషన్ వేయడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఇప్పటికే తేల్చిన అంశాలపై తిరిగి పిటిషన్ వేయడాన్ని, రాజకీయ ప్రత్యర్థిని లక్ష్యంగా చేసుకోవడాన్ని, ఆరేళ్లపాటు మౌనంగా ఉండి తర్వాత కోర్టును ఆశ్రయించడాన్ని అంగీకరించలేమని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఐఎంజీ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడానికి ఎలాంటి కారణాలు చూపలేకపోయారని వ్యాఖ్యానించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన వ్యక్తుల పూర్వాపరాలను కూడా పరిశీలించాల్సి ఉందని పేర్కొంది. పిటిషనర్లలో ఒకరైన విజయసాయిరెడ్డి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కుటుంబ సలహాదారని, జగన్ ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎంపికయ్యారంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు జరిపిన భూకేటాయింపులపై సీబీఐ దర్యాప్తు జరిపించాలంటూ వై.ఎస్.విజయమ్మ దాఖలు చేసిన పిటిషన్‌లో ఐఎంజీ వ్యవహారం ఉందని.. ఇందులో ఐఎంజీ ఎండీ అహోబిలరావు అలియాస్ బిల్లీరావు కూడా ప్రతివాదిగా ఉన్నారంది. హైకోర్టుతోపాటు సుప్రీంకోర్టు కూడా విజయమ్మ పిటిషన్లను కొట్టివేశాయని ధర్మాసనం పేర్కొంది. అనంతరం పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఏసీబీ కోర్టులో ఫిర్యాదు దాఖలు చేయగా కొట్టివేసిందని, హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొంది. ఈ పిటిషన్‌లో ప్రతివాదిగా ఉన్న అప్పటి మంత్రి రాములుకు.. విజయసాయిరెడ్డి రాజకీయ ప్రత్యర్థిగా ఉన్నారని, ఈ విషయాలన్నీ విజయసాయిరెడ్డికి తెలిసినా వాటిని ప్రస్తావించకుండా సీబీఐ దర్యాప్తు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారని వివరించింది.

**కేసు లేదు.. ఫిర్యాదూ లేదు..**

ఐఎంజీ భూముల వ్యవహారం ఒప్పందంపై సీబీఐ దర్యాప్తు చేయడానికి ఎలాంటి కేసు నమోదు చేయడంగానీ, ఫిర్యాదుగానీ లేవని ధర్మాసనం పేర్కొంది. 2006లో సీబీఐ దర్యాప్తు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. అయితే ప్రాథమిక దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలంటూ సీబీఐ 2007 జనవరిలో ప్రభుత్వానికి లేఖ రాసిందని తెలిపింది. అనంతరం మరో 8 నెలల తరువాత మరో లేఖ రాసినా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక దర్యాప్తు జరిపించి నివేదిక సమర్పించలేదని వెల్లడించింది. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి దర్యాప్తు చేపట్టాలంటూ సీబీసీఐడీకి ఆదేశాలు జారీ చేసినా.. దర్యాప్తు చేయలేదంది. దర్యాప్తు ఎందుకు నిర్వహించలేదో ప్రభుత్వం ఎలాంటి కారణాలనూ చెప్పలేదంది. అందువల్ల సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడానికి ఎలాంటి కేసు లేదంటూ పిటిషన్లను తిరస్కరించింది.

**ఆరేళ్లు ఏం చేశారో..**

ఐఎంజీ భూముల వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలంటూ 2006లో రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. అయితే పిటిషనర్లు ఈ జీవో అమలు చేయాలంటూ 2012లో కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారని ధర్మాసనం పేర్కొంది. ఆ తరువాత 2012లోనే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, ఈ ఆరేళ్లపాటు పిటిషనర్లు ఏం చేశారన్న ప్రస్తావనే లేదంది. ఇంతకుముందు ప్రజాప్రయోజన వ్యాజ్యంలో, ప్రైవేటు ఫిర్యాదులోనూ తేల్చిన అంశాలకు కట్టుబడి ఉండాల్సిందేనని.. పిటిషనర్లు అదే అంశంపై విచారణ కోరజాలరంటూ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# దానం నాగేందర్ బిచ్చగాడు... కడియం శ్రీహరి మోసగాడు

- మొదటి పేజి తరువాయి

అనంతరం మాట్లాడుతూ... పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు ఉపఎన్నికలు వస్తాయని భయపడిపోతున్నారన్నారు. తీర్పును అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు నాలుగు వారాల సమయం ఇచ్చిందని గుర్తు చేశారు. చర్యలు తీసుకోకుంటే సుమోటోగా కేసు స్వీకరిస్తామని హైకోర్టు చెప్పిన విషయాన్ని నరసింహాచార్యులకు వివరించారు. ఆలస్యం చేయకుండా తక్షణమే వారిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఏమాత్రం సిగ్గులేదని కౌశిక్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కడియం శ్రీహరి పచ్చి మోసగాడు... కేసీఆర్ వద్ద ఉదయం పూట బ్యాగులు తీసుకొని సాయంత్రానికల్లా కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో శ్రీహరి కనీసం డిపాజిట్ తెచ్చుకొని చూపించాలని సవాల్ చేశారు. కాంగ్రెస్‌లో చేరినట్లు స్వయంగా చెప్పిన అరికెపూడి గాంధీ ఇప్పుడు మాట మార్చడం విడ్డూరమన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పీకర్ నిర్ణయం వెలువరించేదాకా ఆగకుండా రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీ సభ్యులైతే తెలంగాణ భవన్‌కు రావాలని లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గతంలో విడివిడిగా ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని నిరూపిస్తే తాను పదవికి రాజీనామా చేస్తానన్నారు. తమ హయాంలో సీఎల్పీ... బీఆర్ఎస్ పార్టీలో విలీనమైందన్నారు.

అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాలంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మరో ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, అరికెపూడి గాంధీ మినహా మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ కార్యాలయంలో అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందన్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై కాలయాపన వద్దని గతంలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. పార్టీ మారితే అనర్హత వేటు పడాలని రాహుల్ గాంధీ చెబుతున్నారని తెలిపారు.

## మార్చి నాటికి యాదాద్రి ప్లాంట్‌లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలి

2025 మార్చి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులకు సూచించారు. నల్గొండ జిల్లాలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రాజెక్టు కోసం భూమిని ఇచ్చిన వారిని మనం గౌరవించాలన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలోపు అర్హులైన వారికి శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. భూనిర్వాసితులకు సాధ్యమైనంత త్వరగా పరిహారం చెల్లించాలన్నారు. మార్చి నాటికి నాలుగు వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా పని చేయాలని, ఇందుకు అవసరమైన శ్రామికులను పెద్ద ఎత్తున సమకూర్చుకోవాలన్నారు. ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాల కోసం నిర్మిస్తున్న ఫోర్ లేన్ ప్రత్యేక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

# జగన్ కోర్టుకు రావాల్సిందే

- మొదటి పేజి తరువాయి

ఉండాల్సిందేనని.. ప్రజా జీవితంలో ఉన్న పిటిషనర్ (జగన్)కు ఈ విషయం బాగా తెలుసని వ్యాఖ్యానించింది. విజయవాడ ప్రత్యేక కోర్టులో దాఖలైన పరువు నష్టం కేసు 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న విషయం, ఇదే కేసు విచారణలో సహనిందితుడు పాల్గొంటున్నట్లు జగన్‌కు తెలుసంది. ఈ నేపథ్యంలో ఆ కేసు విచారణలో జగన్ పాల్గొంటారని భావించడం సహజమని తెలిపింది. పరువు నష్టం కేసులో అలా జరగలేదంది. ప్రస్తుతం జగన్ తరఫున న్యాయవాది ప్రత్యేక కోర్టులో వకాలత్ దాఖలు చేసి పాస్‌పోర్ట్ విషయంలో ఎన్వోసీ కోసం పిటిషన్ వేశారని గుర్తుచేసింది. ప్రత్యేక కోర్టు షరతు విధించడంతో హైకోర్టును ఆశ్రయించారని తెలిపింది. దీనినిబట్టి చూస్తే.. తనకు అవసరమైనప్పుడు మాత్రమే జగన్ న్యాయవిచారణ ప్రక్రియలో పాల్గొన్నట్లు ఉందని ఆక్షేపించింది. పరువు నష్టం కేసులో సమన్లు అందనందున తనను పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించలేదనే జగన్ వాదన సరికాదని పేర్కొంది. సమన్లు అనేవి కేసు పెండింగ్‌లో ఉందని తెలియజేసి, విచారణ ప్రక్రియలో పాల్గొనేందుకు ఇచ్చే సమాచారం మాత్రమేనని తెలిపింది. పరువు నష్టం కేసు గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉందని జగన్‌కు తెలుసని, న్యాయవాదిని నియమించుకొని సానుకూల ఉత్తర్వులు కూడా పొందారని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో సమన్లు అందలేదనే వాదనతో ఎలాంటి ప్రయోజనం ఉండదని తేల్చిచెప్పింది. కోర్టు విచారణ ప్రక్రియకు లోబడి ఉన్నానని ఓవైపు చెబుతూనే.. మరోవైపు పూచీకత్తు సమర్పించాలని ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జగన్ ప్రశ్నిస్తున్నారని తప్పుపట్టింది.

**భద్రతాపరమైన ఇబ్బందులు సర్వసాధారణం**

కోర్టుకు హాజరైతే భద్రతాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని జగన్ చెబుతున్నారని, రాజకీయ ప్రముఖుల కేసులను విచారించే విజయవాడ ప్రత్యేక కోర్టు వద్ద ఇలాంటివి సర్వసాధారణమేనని కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులు సాఫీగా అమలయ్యేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానం వద్ద తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పూచీకత్తు నిమిత్తం ప్రత్యేక కోర్టు విధించిన షరతు కఠినమైనది కాదని, ఆ విషయంలో తాము జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. జగన్‌కు ఐదేళ్ల కాల పరిమితితో పాస్‌పోర్ట్ జారీకి ఎన్వోసీ ఇవ్వాలని విజయవాడ ప్రత్యేక కోర్టును ఆదేశించింది. పూచీకత్తు, తదితర అంశాల్లో విధించిన షరతులను సమర్థించింది. ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పాక్షికంగా సవరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ బుధవారం ఈ మేరకు తీర్పు ఇచ్చారు. విజయవాడలోని ప్రత్యేక న్యాయస్థానం.. పాస్‌పోర్ట్ వ్యవహారంలో ఎన్వోసీ ఇచ్చేందుకు స్వయంగా హాజరై పూచీకత్తు సమర్పించాలని, ఏడాది కాలానికి మాత్రమే పాస్‌పోర్ట్ జారీకి ఎన్వోసీ ఇవ్వడాన్ని సవాలు చేస్తూ జగన్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఇటీవల జరిగిన విచారణలో ప్రభుత్వం తరఫున పీపీ ఎం.లక్ష్మీనారాయణ, జగన్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# అక్రమ నిర్మాణాలు అన్నింటినీ కూల్చేస్తాం.. వెనక్కి తగ్గేది లేదు

- మొదటి పేజి తరువాయి

చెరువుల ఆక్రమణలతోనే హైదరాబాద్ సిటీని వరదలు ముంచుతెత్తుతున్నాయని.. సిటీలోని చెరువులు అన్నీ చాలా వరకు కబ్జాకు గురయ్యాయని.. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత, కర్తవ్యం ప్రభుత్వంపై ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎవరైనా ఫాంహౌస్ కట్టుకోవచ్చని.. అభ్యంతరం లేదన్నారు.. అయితే ఆ ఫాంహౌస్ కట్టుకున్న వాళ్లు.. వాళ్ల డ్రైనేజీని మంచినీటి జలాశయాల్లోకి వదులుతున్నారని.. దీని వల్ల చెరువులు కలుషితం అవుతున్నాయన్నారు. చెరువులను చెరబట్టిన వారి కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం అని.. చెరువులను కబ్జా చేసినోళ్లను జైలుకు పంపిస్తామని వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. చెరువులను ఆక్రమించాలన్నా.. కబ్జా చేయాలన్న ఆలోచన వస్తేనే వాళ్ల వెన్నులో వణుకు పుట్టాలని.. మోకాల్లో చలి జ్వరం రావాలన్నారు. ఆ దిశగా ప్రక్షాళన జరుగుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మూసి ప్రక్షాళన చేసి.. పేదలు వ్యాపారం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని.. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారాయన. 12 వేల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కల్పించి.. వాళ్లు ఆత్మ గౌరవంతో జీవించేలా చూస్తామని హామీ ఇచ్చారు. బుధవారం తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలాలను ఆక్రమించుకోవడంతో వరదలు వచ్చి పేదల ఇళ్లు నీటమునుగుతున్నాయని అన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమించి కట్టిన వాటిని తొలగించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశామని వివరించారు. చెరువులను పూర్వ స్థితిలోకి తీసుకెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని 11 వేల మంది నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## కళ్లెదుటే కష్టం కొట్టుకుపోయింది

- మొదటి పేజి తరువాయి

మండలం మద్దూరులో దెబ్బతిన్న పంటలను, ఇళ్లను పరిశీలించారు. సాగు మొదలుపెట్టిన రెండు నెలలకే పంటలన్నీ కొట్టుకుపోయాయని పెనమలూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు యనమలకుదురు, పెదపులిపాకలలో ఇళ్లు మునిగిపోయిన బాధితులతో బృందసభ్యులు మాట్లాడారు. కంకిపాడు మండలం మద్దూరులోని ముంపుప్రాంతాన్ని కేంద్రబృందం సభ్యులు సందర్శించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో వరద నష్టంపై ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. కృష్ణానదికి కనీవినీ ఎరుగని వరద వచ్చి రూ.1085.46 కోట్ల నష్టం సంభవించినట్లు కేంద్ర బృందానికి బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి వివరించారు. బాపట్ల జిల్లా వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో కేంద్ర బృందం పర్యటించింది.

**10.63 లక్షలమందిపై వరద ప్రభావం**

ప్రాథమిక అంచనాల ప్రకారం వరదలతో రాష్ట్రంలో వివిధ రంగాలకు రూ.6,880 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర బృందానికి అధికారులు నివేదించారు. 7 జిల్లాల్లో ప్రభావం అధికంగా ఉందని తెలిపారు. 10.63 లక్షల మంది ప్రభావితం అయ్యారని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా కోరారు. వరద నష్టం పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం.. ప్రభావిత ప్రాంతాలకు వెళ్లేముందు బుధవారం కుంచనపల్లిలోని అధికారులతో సమావేశమైంది. నష్టం వివరాలతో కూడిన ప్రాథమిక నివేదికను సిసోదియా వారికి అందజేశారు.

## హైడ్రా పేరుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు

హైడ్రా పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ చచ్చిపోయిందన్నారు. కొద్దికాలంలోనే కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చారో లేదో అప్పుడే రూ.800 కోట్ల ఉపాధి నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఈ తొమ్మిది నెలల్లో రెండు పెన్షన్లను ఎగ్గొట్టారన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని, దీంతో చాలామంది రోగాల బారిన పడుతున్నారన్నారు. మెట్రో రైలు, ఫార్మా సిటీ అంశంలోనూ మాట మార్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం రైతులకు మించి రుణమాఫీ జరగలేదన్నారు.

# నన్ను చూడగానే నందిగం సురేశ్ ఏడ్చాడు

వైసీపీ అధ్యక్షుడు జగన్ గుంటూరు జైల్లో మాజీ ఎంపీ నందిగం సురేశ్ ను పరామర్శించిన సంగతి తెలిసిందే. జైలు వెలుపల జగన్ మీడియాతో మాట్లాడుతూ, జైలు లోపల నందిగంతో తాను ఏం మాట్లాడిందీ వివరించారు. సురేశ్ ను ఆరోగ్యపరంగా తానేమీ అడగలేదని, కుశల ప్రశ్నలు మాత్రమే వేశానని వెల్లడించారు.

“నన్ను చూడగానే నందిగం సురేశ్ ఏడ్చాడు. ధైర్యంగా ఉండు అని చెప్పాను. తన భార్య కూడా నాతోనే జైలు లోపలికి వచ్చింది కాబట్టి... వాళ్ల కుటుంబ విషయాలు, పిల్లలు, పిల్లల చదువులు, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడంపై మాట్లాడుకున్నాం. రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతోంది. వాళ్లు ఏమైనా చేసుకోవచ్చు. వాళ్లు ఏం చేసినా... దేవుడు ఉన్నాడు, ఆయనే మొట్టికాయలు వేస్తాడు” అని జగన్ వివరించారు.

# హైదరాబాద్ రేవ్ పార్టీలో జూనియర్ ఆర్టిస్టులు.

- మొదటి పేజి తరువాయి

ఆంజనేయులు అపార్ట్మెంట్ పై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 12 మంది అబ్బాయిలు 6 మంది అమ్మాయిలు, సినిమా రంగానికి చెందిన జూనియర్ ఆర్టిస్టులు (ఇద్దరు అమ్మాయిలు) తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేగాకుండా ఈ రేవ్ పార్టీలో పలు మద్యం బాటిళ్లు, హుక్కా పాట్ వంటివి కూడా కూడా స్వాధీనం చేసుకున్నారు.

కాగా వరుణ్ అనే వ్యక్తి ధూల్ పెట్ నుండి 50 గ్రాములు గంజాయి కొన్నాడని ఈ క్రమంలో వరుణ్ తోపాటు ఆదిత్య, సాయి ప్రవీణ్ ముగ్గురికి పాజిటివ్ విచారణలో తేలింది. దీంతో సీఐ ఆంజనేయులు ఈ ముగ్గురిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు.........



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 11:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన దూడల రమేష్ గౌడ్ కు సర్వాయి పాపన్న మోకు దెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుని ఎంపిక చేసినందుకు మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య ,అఖిలపక్ష నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోత్కూరి ఐలయ్య మాట్లాడుతూ..మా గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె. వీరస్వామి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. దూడల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘాన్ని జిల్లాలో బలోపితంగా చేస్తానని, సర్వాయి పాపన్న విగ్రహాలు లేని దగ్గర విగ్రహాలు నిర్మిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోగు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి. విశ్వనాథం గౌడ్ ,మండల అధ్యక్షులు పోతుగంటి. సంపత్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి దూడల.సాగర్ గౌడ్, మామిడాల అశోక్,గొట్టం విజేందర్ రెడ్డి, గంగుల శ్రీనివాస్ ,తుంగ కుమార్, డాక్టర్ బైరి రమేష్ గౌడ్,బాధిని కాళిదాస్,మామిడాల భానుచందర్,మోతే మైసయ్య, మామిడాల నరసింహులు, మామిడాల బాల మల్లేష్,కారింగుల యాదగిరి,గిరిరాజు వెంకటయ్య ,గాదె సోమిరెడ్డి, వాన రాశి నర్సింహులు, నల్లగోని శ్రీనివాస్ గౌడ్ ,ఎదునూరి భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీని కలిసిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 11,
భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి, 21 సంవత్సరాలు, అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది.ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల లో పాల్గొనుట కు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి అతనికి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డీని కలిసి అభ్యర్థించి నివేదించట నీకూ తప్పకుండా ఆర్థిక సాయం చేస్తాము, నువ్వూ మాత్రం సౌతాఫ్రికా లో జరగబోయే కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ లో తెలంగాణ కు గోల్డ్ మెడల్ తీసుకుని రావాలని శివసేనా రెడ్డీ మోడెం వంశీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్





సి కే న్యూస్ (సంపత్ ) సెప్టెంబర్ 11:ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన చెక్కిళ్ల పరాశురాములు కొద్ది రోజుల క్రితం తాటి చెట్ల ఎక్కి కళ్ళు గీయటకు నేషనల్ హైవే రోడ్డు దాటుతుండగా కారు ప్రమాదంలో మరణించగా ఆ కుటుంబాన్ని బుధవారం రోజున మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ప్రమర్శిం చారు.మరియు అనారోగ్యంతో బాధపడుచున్న యువజన నాయకులు నరేష్ కుడా పరామర్శించారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య మాజీ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కోటగిరి పండరి గౌడ్ చెక్కిల శ్రీనివాస్ గౌడ్, మదర్ డైరీ చైర్మన్ పోరెడ్డి రంగయ్య చక్కెల్లమోహన్ మురిగాడి అశోక్ మరియు మండల గ్రామ టిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అధైర్య పడకండి మేమున్నాము

- సింగరేణి బాధితులకు న్యాయం జరగకపోతే సింగరేణి యాజమాన్యం తో పోరాటానికి ఐనా సిద్ధం
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. మండల పరిధిలోని కిష్టారం గ్రామ కాలనిల్లో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల తీవ్రంగా పగిలిపోయిన ఇల్లు కారణం గా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్న కిష్టారం ప్రజలకు వర్షా ప్రభావం వల్ల ఇల్లు పై కప్పు లు, ఇంటి గోడలు కూలిపోవటం తో కిష్టారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పునరావస కేంద్రం ప్రభుత్వం ఏర్పాట్లు చెయ్యటం తో ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ మట్ట దయానంద్ కిష్టారం నిరాశ్రయులను కలుసుకొని పరామర్శించినారు.
ఈ తరుణంలో స్థానిక సింగరేణి బాధితులు ఎమ్మెల్యేతో గత బి ఆర్ఎస్ ప్రభుత్వ మాయ మాటలు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే మోసపూరిత హామీలు వల్ల ఈరోజు కిష్టారం గ్రామ కాలనీ లో కష్టాలు పాలై ఉండటానికి నిలువు నీడ కూడా లేకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎప్పుడు ఈ ఇల్లు సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇల్లు కూలి ఎన్ని ప్రాణాలు పోతాయో అని బయపడుతున్నాము అని కన్నీటి తో మొరపెట్టుకున్నారు . ఏళ్ల తరబడి ప్రభుత్వాలు, సింగరేణి ఆఫీస్ లు చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదు అని ముకుమ్మడిగా వారి ఆవేదన తెలియజేసారు..
ప్రజలతో డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ కిష్టారం ప్రజలు బాధలు మా ఇంటి బాధగా భావించి మీ కష్టాల్లో తోడుగా ఉంటాము అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఐనా రోజు నుండి ఈరోజు వరకు సింగరేణి యాజమాన్యం తో అధికారులు తో మీ ఇబ్బందులు, హామీలు గురించి మాట్లాడుతున్నాము అని తెలిపారు, ఇదే ఇంకా ఆఖరి అవకాశం ఇస్తున్నాము 2 నెలల్లో సింగరేణి యాజమాన్యం సింగరేణి బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చెయ్యకపోతే అందరి కంటే ముందు మీతో కలిసి పోరాటానికి వస్తాము అని కిష్టారం ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రస్తుత పరిస్థితిని రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రివర్యులు లు, సింగరేణి సీఎండీ కి,ఖమ్మం జిల్లా కలెక్టర్ కి సింగరేణి యాజమాన్యం కు తెలియజేసి బాధితులకు న్యాయం చెయ్యటానికి కృషి చేస్తాము అని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమం లో సింగరేణి జి ఎమ్ , సింగరేణి పి ఓ ఆర్డిఓ , ఎమ్మార్వో, , , మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ , సింగరేణి ఉద్యోగులు మరియు కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం



సీకే న్యూస్ సెప్టెంబర్ 11 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:ధర్మసాగర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వారోత్సవాలు బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులు కామ్రేడ్ బొడ్డు అబ్రహం కామ్రేడ్ తోకల రాజిరెడ్డి కామ్రేడ్ మంద నారాయణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్రే బిక్షపతి మాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు.
హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, మునగాల బిక్షపతి , లక్ష్మి ,పద్మ, బొట్టు బిక్షపతి తదితరులు, జిల్లా కమిటీ సభ్యులు బట్టు మల్లయ్య, మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్ ,చిలకబాబు,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



చేగుంట సెప్టెంబర్ 12 (సీకే న్యూస్ ) తేదీ 27-08-2024 నాడు తెల్లవారు జామున మధ్యాహ్నం 04:00 గంటల సమయంలో రామం తపూర్ గ్రామ శివారులోని సోని ధాబా ముందు ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్ ముందు ఎన్ హెచ్ 44 రోడ్డుపై ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు 40 సంవత్సరాలు గల వ్యక్తిని ఏదో గుర్తుతెలియని వాహన డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరిచ్చినందున అట్టి వ్యక్తికి తలకు,రెండు చేతులకు మరియు కడుపు భాగంలో రక్త గాయాలు కాగా చికిత్స గురించి 108 అంబులెన్స్ ద్వారా గాంధీ హాస్పిటల్ కు తరలించగా అట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తేదీ 10-09 -2024 నాడు ఉదయం సమయంలో గాంధీ హాస్పిటల్ లో చనిపోయినాడు ఇట్టి విషయంలో చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి ఆచూకీ లభించినచో చేగుంట ఎస్సై ఫోన్ నెంబర్ 8712657936 కు తెలియజేయగలరు

## నాలుగు లేబర్ కోడ్ లు,మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి...

- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి...
- కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్,స్కీం వర్కర్ లను పర్మినెంట్ చేసి,కనీస వేతనం చెల్లించాలని డిమాండ్..
- ఈ నెల సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయండి....
- ఆర్.జనార్ధన్ (ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ)




సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 11:ఐ ఎఫ్ టి యు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు రెండు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ల ఆధ్వర్యంలో,కేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లు, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం,లాభాల్లో ఉన్న వాటన్నింటిని అమ్మివేయడంను ఆపాలని,కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్,స్కీం వర్కర్ లను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని,హమాలీ,ఆటో అండ్ మోటారు వర్కర్ లకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని,భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని,భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ను ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించవద్దని,రాష్ట్రంలో 73 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ రంగ జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం నాడు ఐ ఎఫ్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం ఆలేరు లో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పడం అత్యంత దుర్మార్గమని,ఇది కార్మిక వ్యతిరేక చర్య అని,బ్రిటీష్ వలసవాద చట్టాలను సవరించి పౌరులకు న్యాయం చేస్తామనే పేరుతో అంతకంటే ప్రమాదకరమైన మూడు క్రిమినల్ చట్టాలను జూలై 1 నుండి అమలుకు పూనుకున్నదని,మూడు క్రిమినల్ చట్టాలు అమలుతో దేశంలో పౌర,ప్రజాస్వామిక స్వేచ్చను,హక్కులను కాలరాస్తూ,పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిపై ప్రయోగించడమే ఈ మూడు క్రిమినల్ చట్టాల సారాంశమని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నప్పటికి కార్మికుల డిక్లరేషన్ అమలుకు పూనుకోలేదని,రాష్ట్రంలో 73 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ కార్మికుల జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయలేదని,పైగా భవన ఇతర నిర్మాణ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డ్ నుండి క్లేమ్స్ ఇతర బెనిఫిట్స్, సౌకర్యాల అమలు ను ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించడానికి పూనుకోవడం భవన నిర్మాణ రంగ కార్మికుల ప్రయోజనాలను కాలరాయడమేనని, వారి భవిష్యత్తును అంధకారం చేయడమేనని అన్నారు. అనేక రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న పై సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను, మూడు క్రిమినల్ చట్టాలను బే షరతుగా రద్దు చేయాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లను పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టాన్ని సవరించి 26 వేల నెల జీతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, ఆలేటి వెంకటేష్,గుండె కుమార్,మైల నాగరాజు, గంగాధరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలి.

● వ్యవసాయ జౌళి శాఖ మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**అకాల వర్షాల వలన నష్టం వాటిల్లిన పంటలకు ఇండ్లకు నష్ట పరిహారం అందించడానికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన జిల్లా కలెక్టర్కు అందజేయాలని వ్యవసాయ జౌళి శాఖ మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదల వలన నష్టపోయిన వివిధ రకాల ప్రజల అంశాల గురించి శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాడైపోయిన భవనాలు ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీర్ల చేత తనిఖీ చేయించి వాటిని కూల గొట్టాలని, అలాగే పంటలు మునిగితే సైంటిస్టుల చేత రైతులకు సలహాలు సూచనలు అందించి భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన పంటలు వేసుకునేలా చూడాలని, పశువులు కోళ్లు మేకలు, గొర్రెలు నష్టం జరిగితే వెంటనే వివరాలు పంపిస్తే వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. భద్రాచలం డివిజన్లో రోడ్లు ఎక్కడైనా డ్యామేజ్ అయితే టెంపరరీగా రోడ్లు వేయాలని, మొన్నటి వరదలకు 14 గ్రామాలలో రోడ్లు డ్యామేజ్ అయినందున ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్కు పంపించాలని, అన్ని మండలాల్లోని కల్వర్టులు బ్రిడ్జిలు ఫోటోగ్రఫీ చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వరదలు రాకముందే ముందస్తు సమాచారము ఇంద్రావతి ప్రాణహిత పేరూరు ద్వారా రిపోర్టు తెలుసుకొని వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టాలని అన్నారు. కొత్తగా నిర్మించిన కరకట్ట పూర్తికాగానే పై భాగంలో గాని కింది భాగంలో గాని ఎక్కడ ఇండ్ల నిర్మాణం చేపట్టకూడదని అన్నారు. వరదల సమయంలో గుండాల మండలం నుండి వాజేడు భద్రాచలం వరకు ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని తప్పనిసరిగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వరద ముంపు ప్రాంతాల్లోనే కాక అన్ని పీహెచ్సీలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని గర్భిణీ స్త్రీలను ముందుగానే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి చికిత్సలు చేయించాలని, సరిపడా మందులు ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సివిల్ సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ స్టాకు సిద్ధంగా ఉంచాలని అందరికీ రేషన్ సరఫరా కావాలని, డీలర్లు ఎవరైనా తప్పు చేస్తే వారిని తొలగించి మహిళా గ్రూపులకు ఆ బాధ్యత అప్పగించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీసు రెవెన్యూ ఐటీడీఏ మరియు ఇతర శాఖల అధికారులు దుమ్ముగూడెం చర్ల మండలాల్లోని 16 గ్రామాలకు వరద ముంపు అధికంగా ఉన్నందున పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని పాఠశాలల పట్ల ఐటీడీఏ పీవో ప్రత్యేక బాధ్యత వహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డిఓ దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టరల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల కు అప్పగించిన కూతుళ్లు.





**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**

స్థానిక జలగం నగర్ వాస్తవ్యులు, భార్య శేషు కుమారి, కూతుర్లు అర్ అరుణ కుమారి, ఎస్ సుశీల, ఏ సుగుణ , కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం మరణించిన వారి తండ్రి గారైన సత్తెనపల్లి వీరభద్రా చారి భౌతిక కాయని స్వచ్ఛందంగా బుధవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి తండ్రీ దేహాన్ని దానం చేశారు. మరణించిన తర్వాత దేహాన్ని కాల్చి పూడ్చడం కన్నా మెడికల్ కాలేజీలకు ఇవ్వడం వల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఎనాటమీ దాసరి చంద్ర ప్రియ , డాక్టర్ అశోక్ , లైన్స్ క్లబ్ సత్తుపల్లి , ఖమ్మం నేత్రనిధి బృందం చిలుకపాటి హనుమంతరావు , పగడాల నాగేశ్వర్రావు ,పి హరి ప్రసాద్ , ఎల్ ప్రవీణ్, ఎమ్ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను అభినందించారు.

## గణపతి మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఈరోజు శ్రీ స్వర్గీయ బొడ్డుపల్లి దేవకమ్మ స్వర్గీయ బొడ్డుపల్లి పాపయ్య గార్ల జ్ఞాపకార్థం కుమ్మరి వాడలో గణపతి మండపం దగ్గర బొడ్డుపల్లి వెంకటేశా. కృష్ణ వారి కుటుంబ సభ్యులు కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టినారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 11:**ఆలేరు పట్టణంలో బుధవారం నాడు మరణించిన రిక్షా కార్మికుడు కర్రే రాములు కుటుంబాన్ని మరియు కొన్ని రోజుల క్రితం మరణించిన కాసుల బాధ హరి మరియు కటకం ఆంజనేయులు తల్లి మరియు రిపోర్టర్ ఎండి జహంగీర్ భార్య కుటుంబాలను మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు..వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ యువజన నాయకులు బీదని మధు,దయ్యాల సంపత్, కూతాటి అంజన్,జూకంటి చిన్న ఉప్పలయ్య,పెద్ద ఉప్పలయ్య,మొర్తల రమణారెడ్డి,జింకల భరత్,ఎండి గోరమియా,ఎండి ఆశు ఎండి ఫయాజ్ సీస సత్తయ్య గౌడ్,ఎండి జమాల్,పల్లె మహేష్ గౌడ్, ఎలుగల హరికృష్ణ, కందుల వినయ్,చిట్టిమిల్ల వెంకటేష్, దుడుక గణేష్, గట్టు శ్రీను, పులిపలుపుల శంకరయ్య,వెంకటేష్, బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు అభిమానులు పాల్గొన్నారు...



## విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పించాలి.



● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సి కే న్యూస్ ,సెప్టెంబర్ 11,**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు మరియు నర్సింగ్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న నర్సింగ్ విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం భద్రాచలంలోని పీఎంహెచ్ హాస్టల్ ను ఆయన సందర్శించి హాస్టల్లోని పరిసరాలు డార్మెటరీ డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై ఉందని పిల్లలు సెల్ ఫోన్లు గాని ఇతర మాదకదవ్యాలు గానీ వాడకుండా చూడాలని, త్వరలో పిఎం హెచ్ హాస్టల్ శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని అందుకు అనువైన స్థలం గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలోని నర్సింగ్ కాలేజీని సందర్శించి కాలేజీలోని పరిసరాలు డార్మెటరీ వంటశాల టాయిలెట్లు బాత్రూంలు తనిఖీ చేశారు. 40 మంది శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విద్యార్థినిలను ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తీసుకురావడానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్లు పిఓ దృష్టికి తీసుకొని రాగా మరమ్మత్తు లో ఉన్న అంబులెన్స్ వెంటనే మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అలాగే కాలేజీలో కరెంట్ సమస్య, లీకేజీలు ఏమైనా ఉంటే రిపేర్ చేయిస్తామని, సెప్టిక్ ట్యాంక్ పెయింటింగు, కరెంటు , ఆర్వో ప్లాంట్ ,వాష్ రూమ్ డోర్స్, మెయిన్ గేట్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ లకి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తనకు సమర్పించాలని, పనులు త్వరిత గతిన ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే వంట షెడ్డు కూడా తాత్కాలికంగా బయట ఏర్పాటు చేసుకొని వంట చేయాలని సిబ్బందికి సూచించారు. కాలేజీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య, వార్డెన్లు సుశీల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి లడ్డు ప్రసాదం డబ్బులు 7500 సీఎం సహాయ నిధికి.

● డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు అందజేసిన జక్కంపూడి అపార్టుమెంట్ వారు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**స్థానిక జక్కంపూడి అపార్టుమెంట్ లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నరు .ఈ కార్యక్రమంలో స్వామి వారి లడ్డు ప్రసాదం వేలం పాట పాడిన లడ్డు ప్రసాదం డబ్బులను 7500 సీఎం సహాయ నిధి కి వరద బాధితులకు తమ వంతు సహాయంగా నిలవాలని డాక్టర్ మట్టా దయానంద్ చేతులు మీదుగా అందజేశారు అపార్ట్మెంట్ వాసులు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు గోదావరి వరదల వలన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,** దక్షిణ భారతదేశంలోనె పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంకు వచ్చే భక్తులకు గోదావరి వరదల వలన ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నామని, అటువంటి భద్రాచలంను పరిశుభ్రముగా ఉంచవలసిన బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం సబ్ కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరములో వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతమ్మ నడయాడి రాముడు కొలువై ఉన్న దేవస్థానమును మరియు దేవస్థానం భూములను సర్వే చేసి ప్రతిపాదనలు పూర్తిచేసి పది కాలాలపాటు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. వచ్చే భక్తులకు దుర్గంధం వెదజల్లకుండా దేవస్థానం పరిసరాలతో పాటు భద్రాచలం వీధులలో చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా డంపింగ్ యార్డ్ లలో వేయాలని డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ఈవో కు సూచించారు. పునరావాస కేంద్రాల్లో కూడా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని అన్నారు. భద్రాచలానికి రాబోయే రోజులలో సర్వ సుందరంగా తీర్చిదిద్ది కీర్తి ప్రతిష్టలు వచ్చేలా చూడాలని అన్నారు. గోదావరి వరదలు రాకముందే మే జూన్ నెలలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా స్లూయిస్ పాయింట్ దగ్గర శాశ్వత నిర్మాణం చేపట్టి భద్రాచలం పట్టణములో నీరు నిలువ లేకుండా నిలువరించాలని, భద్రాచలం పట్టణం నుండి మొదలుకొని గుండాల వాజేడు వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సౌకర్యాలు కల్పించి ఎక్కడ వరదలవలన ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గము ఏర్పాటు చేయాలని గోదావరి కి వచ్చే భక్తులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లీప్స్ పాయింట్ నుంచి ఏర్పాటు చేసిన పైపులు కింది నుంచి వేసి శాశ్వతంగా అమర్చాలని అన్నారు.

## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు



**చేగుంట సెప్టెంబర్ 12 (సి కె న్యూస్ )** ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలి నాడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటల పై బుడ్డ భాగ్యరాజ్ ఘాటుగా స్పందించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను, కూతుర్ని అడ్డుపెట్టుకొని " కౌశిక్ రెడ్డి శవ యాత్ర" రాజకీయం చేసి గెలిచిన నువ్వు ఇతర ఎమ్మెల్యేలను గురించి మాట్లాడేది లేదన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు, కేటీఆర్, హరీష్ రావు కు గాజులు చీరలు పంపించాలని అన్నారు గాజులు, చీరల సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు

# సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి.

- సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- నాయకులగూడెం రావి నారాయణ రెడ్డి స్తూపం వద్ద ఘనంగా 76వ తెలంగాణ విలీన దినోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,** నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీనదినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకుల గూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద వారోత్సవాలని అయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో అయ మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లింల ను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచు కోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని, సెప్టెంబర్ 11 సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేదం, వెట్టి చాకిరి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం మేము సైతం అంటూ...



**పలమనేరు సెప్టెంబర్ 11 సి కె న్యూస్:** నారాయణ విద్యా సంస్థ విద్యార్థులు ఈరోజు, పలమనేరు పట్టణంలో, ర్యాలీగా బయలుదేరి విజయవాడ వరద బాధితుల సహాయార్థం నిధులు సేకరించారు. సేకరించిన మొత్తాన్ని, సీఎం సహాయ నిధికి పంపుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

మానవ సేవే మాధవ సేవ, తోటి మనుషులుగా వరద బాధితులను ఆదుకోవడం మన విధి అంటూ...నినాదాలు చేసుకుంటూ...విరాళాలు సేకరించారు.

ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ విలువలపై ధార్మికోపన్యాసం



**పలమనేరు నియోజకవర్గం గంగవరం సెప్టెంబర్ 11 సి కె న్యూస్:** గంగవరం నందలి సాయి గార్డెన్ సిటీ నందున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సహ ప్రాంత కుటుంబ ప్రభోధన్ సంయోజక్ ప్రభాకర్ రాజు ధార్మికోపన్యాసం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. భక్తితో పాటు కుటుంబ విలువలు, సంస్కృతి వారసత్వ సంప్రదాయాల పైన ఆయన ప్రసంగించారు. పూర్తి సాంప్రదాయ బద్దంగా, శాస్త్రబద్దంగా, భక్తిభావంతో కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను మేమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్,డాక్టర్ మాధవీలత, ఆనందబాబు, తులసినాథం నాయుడు, బాలకృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాసులు రెడ్డి, దేవ కుమార్, పూజారి లక్ష్మీనారాయణ, %=ూ% ఖండ వాహ జనార్ధన్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులు సహాయార్థం పదివేలు అందించిన ఓ రైతు



**పలమనేరు సెప్టెంబర్ 11 సీకే న్యూస్:** పలమనేరు మండలం టీ వడ్డూరు పంచాయితీ బెరపల్లి గ్రామానికి చెందిన , వెంకటరమణారెడ్డి అనే రైతు వరద బాధితులకు తన వంతు సహాయంగా పదివేల రూపాయలు చెక్కును స్థానిక టిడిపి కార్యాలయం లో మండల నాయకులకు అందించాడు ఈ మొత్తాన్ని సీఎం సహాయనిది పంపాల్సిందిగా ఆయన కోరారు ఓ సామాన్య రైతుగా ఉండి బాధ్యతలకు తన వంతు సహాయంగా పదివేల రూపాయలు సాయం అందించడం పై పలువురు ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు నాగరాజు రెడ్డి నాయకులు స్వతంత్ర బాబు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు నాగరాజు రెడ్డి నాయకుల స్వతంత్ర బాబు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పోషణ మాస ఉత్సవాలు



**పలమనేరు సెప్టెంబర్ 11 సి.కె న్యూస్:** పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో, జాతీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా. .. పలమనేరు పట్టణంలో గల, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నందు మరియు మండిపేట కోటూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు, కిషోర్ బాలికలకు, రక్తహీనత నివారణ, పరిశుభ్రత మరియు పౌష్టికార ఆవశ్యకత, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు వాటి గురించిన చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి ఐసిడిఎస్ సిడిపిఓ, ఇందిరా ప్రియదర్శిని అవగాహన కల్పించారు. ఆరోగ్యం, చేతుల పరిశుభ్రత, నులిపురుగు నివారణ గురించి, దానికి వాడాల్సిన ఆల్బెండజోల్ మాత్రల గురించి, ఐరన్ టాబ్లెట్స్ ఆవశ్యకత గురించి, మెడికల్ ఆఫీసర్ నిరంజన్ వివరించారు. ఈ కార్యక్రమంలో, సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని, ఎంఈఓ బాలసుందరం, మెడికల్ ఆఫీసర్ నిరంజన్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లత, ఐసిడిఎస్ సూపర్వైజర్ ద్రాక్షయిని, నగ్మా, ఎం పి హెచ్ ఓ జయశంకర్, మెప్మా ప్రతినిధి బాబా, హెల్త్ సూపర్వైజర్ ఉషాకుమారి, ఏఎన్ఎంలు, ఎం.ఎస్.కె, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుల నిమజ్జానికి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు) సెప్టెంబర్ 11 :** యాదాద్రి యాదగిరిగుట్టలో మున్సిపల్ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ సమీపంలో ఉన్న చాకలిగిద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్. మరియు మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి , సిఐ రమేష్ మన ఆలేరు ముద్దుబిడ్డ ఆలేరు. ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య ఆదేశానుసారం పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి గణేష్ నిమజ్జనం లో భాగంగా ఎలాంటి అపశృతులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే ప్రాంతంలో లైటింగ్,మరియు క్రేన్,సిబ్బంది అందుబాటులో ఉండి ఎక్కువగా వినాయకులు నిమజ్జనం అయ్యే 15.16.17.తేదీలలో తప్పనిసరిగా క్రేన్.ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్.ఈ యొక్క కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ యువ నాయకుడు బిట్టు హరీష్. ముగ్గురు ఏ సైలు లు,మరియు మున్సిపల్ ఎస్సై కిరణ్ బాబు, అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు,సదా మీ సేవలో ఎరుకల సుధా హేమెందర్ గౌడ్.యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్.

## యాదాద్రి స్వామివారి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం కళ్యాణం



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్, (మధు ) సెప్టెంబర్ 11:** యాదగిరి కొండ పై ప్రధా నాలయంలో బుధవారం శ్రీ లక్ష్మీ నృసింహుల నిత్య కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను దివ్య మనోహరం గా అలంకరించారు. యాగశాల లో సుదర్శన నరసింహా యాగం జరిపిన అర్చకులు గజ వాహనంపై అంతర్ ప్రాకార మండపంలోని కల్యాణ మండపంపై అధిష్టింప చేసి మంగళ వాయిద్యాలు. వేద మంత్రాలతో పాంచరాత్ర ఆగమ శాస్త పద్ధతిలో నిత్య కల్యాణం నర్వ హించారు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చు కున్నారు.

# అటవీ రక్షణ అందరి బాధ్యత ...!

అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం పిలుపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,** మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ, సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభ బుధవారం హైదరాబాదు లోని నెహ్రూ జూలాజికల్ పార్కులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అడవిని కాపాడుతూ చక్కని విధులు నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగుల సేవలను గుర్తు చేశారు. అమరులైన అటవీ ఉద్యోగులకు నివాళు లర్పించారు. అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగా నిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కల పెంపకం వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎమ్ డోబ్రీయల్ పి సీ సి ఎఫ్ తెలంగాణా, డాక్టర్ మేరు పి సీ సి ఎఫ్ విజిలెన్స్, డాక్టర్ సువర్ణ పి సీ సి ఎఫ్ అడ్మిన్, డాక్టర్ ప్రియాంక వర్గీస్ సీ సీ ఎఫ్ డాక్టర్ రామలింగం సీ సీ ఎఫ్ ప్రొడక్షన్, ఎస్ జే ఆశ సీ సీ ఎఫ్, ఎస్. రాంబాబు డి సీ ఎఫ్ , మెండెం జయరాజు, రౌతు నరసింహారావు తదితర రిటైర్డ్ అటువై శాఖ ముఖ్య అధికారులు, ప్రస్తుత అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

## గణనాథుని మహా అన్నదాన కార్యక్రమానికి హాజరైన బట్టా విజయ్ గాంధీ..

గణేశ్ యూత్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం ఘన సన్మానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) సెప్టెంబర్ 11,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గణేష్ యూత్,మున్సిపాలిటీ బజార్ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి అన్నదాన కార్యక్రమానికి వారి కొరిక మేరకు ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణు,మహిళ నాయకురాలు వరలక్ష్మి,పగిళ్ల.సతీష్ కుమార్, పగిళ్ల.ప్రదీప్,ఎండి.కాజా, ఎండి.రషీద్, చపర్తి, రాజేష్,గాంధీ చాపర్తి రాజేష్,చపర్తి.జగదీష్ అక్కినపల్లి. వినయ్,కేతమల్ల. రమేష్, ఆక్కినపల్లి . చంటి,కాంగ్రెస్ నాయకులు విజయ్ గాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాలల నిరసన దీక్ష.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 11,** మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాలల నిరసన దీక్ష కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దాసరి శేఖర్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తక్షణమే రద్దు చేయాలని అలాగే సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు జడ్జిలు కూడా భయ ఆందోళన గురి చేస్తూ తీర్పు ఇప్పిచ్చాడని సుప్రీంకోర్టు జడ్జిలని చట్టాలను కూడా చేతులు తీసుకోవటం సరికాదని అన్నారు మాల మాదిగల మధ్య చంద్రబాబు నాయుడు చిచ్చు రేపుతున్నాడని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులు ను విభజించి పాలిస్తున్నారు మాలల పంతం చంద్రబాబు అంతం ఏబిసిడి వర్గీకరణ కుట్టేసేంత వరకు మాలలు పోరాటం చేస్తూనే ఉంటారని దాసరి శేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు దాసరి నాగేశ్వరరావు కూరపాటి రవీందర్ గుండ్ల పరంజ్యోతి రావు మద్దెటి జయ మెరుగు అనసూయ వాసుదేవరా దారా చిరంజీవి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి..

**గత ప్రభుత్వ హాయంలో విద్యా వ్యవస్థ మరుగున పడిపోయింది...**

**అభివృద్ధి చెందాల్సిన విద్యావ్యవస్థ అద్వాన్నంగా మారింది...**

**కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీఠ...**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..**

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**



పెబ్బేరు సెప్టెంబర్11 (సీ కే న్యూస్)పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని,తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్లపాటు విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది తప్ప ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం పెబ్బేరు మండల కేంద్రంలో చేపట్టిన పలు కార్యక్రమాలకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో 56మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.పేద కుటుంబంలోని పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లల పెళ్లిల కోసం ఇది వరకు ఇస్తున్న లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా త్వరలో తులం బంగారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందని అన్నారు.మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పాఠశాల విద్యార్థులకు డ్రస్సులు, ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించారని ఆయన పేర్కొన్నారు.పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు డ్రస్సులు తయారు చేయడం ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి 16500 రూపాయలను అందజేస్తుందనీ ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రుణమాఫీ అందని రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి ఒక్కరికి అరుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.తదనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి మండల కేంద్రంలో ఒక ఎడ్యుకేషన్ ఇంటిగ్రేటెడ్ హబ్బు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిని సౌమ్య సన్మాన కార్యక్రమానికి వారు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని క్రీడలతోనే ఉన్నత స్థాయి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు.అనంతరం క్రీడాకారిణి సౌమ్యను సన్మానించారు.కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా క్రీడా శాఖ అధికారులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషివల్లే యాదాద్రి మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు.....



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 11:యాదాద్రి మెడికల్ కాలేజి ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడం శుభసందర్భం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లి ప్రత్యేక కృషి వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతుంది.యాదాద్రి మెడికల్ కాలేజి లో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కాబోతోంది.ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కి ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది.. కాగా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగే తో కలసి పరిశీలించడం జరిగింది.

# యాదగిరి గుట్ట.ఆర్థిక సాయం అందించిన తోటి విద్యా ర్థాలు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 11
యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన గడసంతల నరసింహా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. 1990-91 వ పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.52. వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మీద మాధవలు. లక్ష్మా రెడ్డి. ప్రవీణ్. వెంకన్న. గణేష్ సైదులు. రవి కుమార్ తదితరులు పాల్గొనారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం.

- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు.



సీకే న్యూస్ సెప్టెంబర్ 11 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ధర్మసాగర్ , వేలేరు మండలాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 72 లక్షల 8 వేల 352 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.
కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని . పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ దానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ. ఒక వైపు పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేస్తునే మరో వైపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో రెండు నెలల వ్యవధిలోనే 300 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసామన్నారు. రైతు రుణమాఫీ ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది రైతుల ఖాతాలో 18 వేల కోట్ల రూపాయల నిధులు జమ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీకి అన్ని అర్హత లు కలిగి ఉండి టెక్నికల్ కారణాల వల్ల లోన్ ఎకౌంట్లో డబ్బులు జమ కాని రైతులు ఆందోళన చెందవద్దని నెల రోజుల్లో దాదాపు నియోజకవర్గంలోని ఐదు లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని పేర్కొన్నారు. రెండు లక్షల పైగా రుణాలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ చేసేందుకు వివరణతో కూడిన గైడ్లైన్స్ త్వరలో రాబోతుందని తెలియజేశారు. నియోజకవర్గంలో అర్హులైన రైతులకు రుమాఫీ అందించే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో కొందరు పనికట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్న వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,
అదనపు కట్నం వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మూడవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... కొత్తగూడెం టౌన్ లక్ష్మీదేవి పల్లి మండల రేగళ్ల పెద్ద తండా కు చెందిన విజయను తన తల్లిదండ్రులు అదే గ్రామానికి చెందిన భూక్య బాలుకు ఇచ్చి, రెండున్నర లక్షల రూపాయల కట్నం ఇంటి సామాన్లు మోటార్ సైకిల్ ఇచ్చి వివాహం జరిపించినారు వారికి ఇద్దరు పిల్లలు కలిగినారు. 2012 అక్టోబర్ 31న తన భర్త భూక్య బాలు తల్లిదండ్రులు తన బంధువులు ఒక లక్ష రూపాయలు అదనపు కట్నం తెమ్మని వేదించగలరు తన భర్త లాకావత్ విజయ అనే ఆమెను కొంతకాలం నుండి అక్రమ సంబంధం ఏర్పరచుకొని రెండవ వివాహం చేసుకుంటానని బెదిరించేవాడని, ఇంటి ను%శీ%డి వెళ్లగొట్టాడని, అప్పటి కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై డి రామ లక్ష్మణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అంతరం అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశాడు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులు విచారణ అనంతరము భూక్య బాలు పై నేరం రుజువు కాగా కోర్టు,ఆరు నెలల జైలు శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను ఏన్.లావణ్య నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎస్ కే ఘని( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )పిసి పరసా రామకృష్ణ లు సహకరించారు.

# భద్రాచలంలో మొదలైన నిమజ్జనాలు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,
భద్రాచలం కరకట్ట ప్రాంగణంలో గణపతి నిమజ్జనాని కి సర్వం సిద్ధం చేశారు. నిమజ్జనం చేసే ప్రాంగణం మొత్తం శుభ్రం చేపించిన అధికారులు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు స్నానం చేయడానికి సౌకర్యం వంతంగా షవర్ బాత్ ఏర్పాటు చేపించారు. ముందస్తు ప్రమాదం వాటిల్లకుండా గజ ఈతగాలను మరియు వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది, ఏర్పాటు చేశారు.

# సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు అండగా ఉంటా

**ఉద్యోగరీత్యా తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ.విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**





యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు) సెప్టెంబర్ 11
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారిని కలసి తమ సమస్యను తెలిపారు.
దీంతో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు,గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ సికిందర్ నగర్ ప్రజలకు అన్యాయం జరగకుండా చూస్తానని..భూ సమస్య లో ఏ ఒక్కరు తప్పు చేసిన ఉపేక్షించేది లేదని,పలువురు అధికారులను నిలదీశారు.దీని వెనుక ఈ అధికారి ఉన్న,ఏ రాజకీయ నాయకుడు ఉన్న,ఈ సమస్యకు కారకులెవరున్న వారందరూ చట్టరీత్యా శిక్షించబడతారన్నారు.అధికారులు గ్రామస్తులకు సంబంధించిన భూములపై ఆచితూచి వ్యవహరించాలని సూచించారు,త్వరలో రాబోతున్న భూమాతతో కాస్తూ కబ్జాకాలంతో రైతుల సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.
మరిన్ని వివరాలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాయిస్ వీడియో లో

# సోనాలిక ట్రాక్టర్ షోరూంలో గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన షోరూం యజమాని ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 11:చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సోనాలిక ట్రాక్టర్ షోరూమ్ లో బుధవారం ఘనంగా గణనాథుడికి
షోరూం యజమానులు ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండలంలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పుర ప్రముఖులు, రైతులు, ట్రాక్టర్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూసూరులో గుడుంబా పట్టివేత.

**ఇరువురు అరెస్టు.**

సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్
ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు గ్రామంలో బుధవారం గుడుంబా విక్రయాల సమాచారంతో వాజేడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రుద్ర హరీష్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామ అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో గ్రామం లోని దన్నూరు దయాకర్, నల్లబోయిన భాస్కర్ అనే ఇరువురు వ్యక్తుల గృహాల్లో సుమారు 18 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగసారా వ్యాపారులు ఛత్తీస్ఘడ్ నుండి గుడుంబా తీసుకువచ్చి అక్రమంగా అమ్ముతున్నారని, నమ్మదగిన విశ్వాస నీయ సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసులను ముందే పసి కట్టిన కొంతమంది దొంగ సార వ్యాపారులు అడవుల్లోకి పరారయ్యారు. ఈ దాడుల్లో వాజేడు సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. హరీష్, సిఆర్పిఎఫ్ మరియు సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్బిఐ 90 క్విజ్ పై డిగ్రీ విద్యార్థులకు అవగాహన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ లో విద్యార్థులకు అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు %ఫ్ట్రజూం://ఒఒఒ.తీఎఅ90నబఅఒ.అఅ% వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్లు వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, క్విజ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని ఈ అద్భుత అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ షిప్ ఒకరి పేరున పంపిణీ మరొకరు ప్రశ్నిస్తే దాడుల

బాధిత వ్యక్తి ఆరోపణ



**సీకే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్ 11** :రేషన్ బియ్యం అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన బాధితుడు గంట కృష్ణయ్య వాపోయాడు

ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ లక్ష్మీదేవి గూడెంలో రేషన్ డీలర్ షిప్ ఒకరి పేరు మీద ఉండి వేరే ఒకరు రేషన్ సరుకులు ఇస్తుండడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఇదే రేషన్ షాప్ లో గతంలో పని చేసిన వ్యక్తి మా అమ్మగారి వేలిముద్ర వెయ్యకుండా ఓటిపి నెంబర్ చెప్పకపోయినా రేషన్ బియ్యాన్ని అక్రమంగ తీసుకున్నాడని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆరోజు ఈ విషయాన్ని అధికారులు,నాయకులు కప్పిపుచ్చారని మరల ఈసారి పని చేస్తున్న వ్యక్తి కూడా అదే రకమైన దందా చేస్తుండడంతో అక్కడికి వెళ్లి నేను సదరు రేషన్ డీలర్ ను ప్రశ్నించగా నాపై నానా దుర్భాషలాడుతు దాడికి పాల్పడడానికి పూనుకున్నాడని నువ్వు అదే కాకుండా నీవు ఏమి చేసుకుంటావో చేసుకో నీకు దిక్కున్న దగ్గర ఫిర్యాదు చేసుకో అని బెదిరింపులకు దిగడం జరిగిందని వాపోయాడు. మండలంలో చాలావరకు ఒకరి పేరు పై రేషన్ డీలర్షిప్ ఉండడం మరొకరు దానిని పంపిణీ చేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రస్తుతం లక్ష్మీదేవి గూడెం లో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న ఆమనగల్లు కు చెందిన సదరు రేషన్ డీలర్ వక్కడే మూడు గ్రామాలలో రేషన్ పంపిణీ చేస్తున్నాడని దీనిపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గంట కృష్ణయ్య డిమాండ్ చేశారు

## వరద బాధితులకు అండగా పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్"



**సీకే న్యూస్ :** ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలంలోని చంద్రు తండా లో కొన్ని గృహాలు నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న వర్షా తాకిడికి తండాలో ఉన్నా కొన్ని పాత ఇండ్లు బాగా దెబ్బతిన్నాయి మరియు పూర్తిగా కూలిపోవడం కూడా జరిగిందని నా మిత్రుడు పాల్ రాజ్ బోద గారు నా దృష్టికి తీసుకురావడంతో ఎలాగైన వారికి నిత్యావసరత వస్తువులు అందించాలనే సదుద్దేశంతో పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చిందని ఆసంస్థ చైర్మన్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మీడియా కు తెలిపారు.

ఈ నేపథ్యంలో కొన్ని అనివార్య కారణాలతో దూరంగా ఉండడంతో ఈ బాధ్యతను బోద పాల్ రాజ్ గారికి అప్పగించడం జరిగిందని పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పీటర్ నాయక్ లకావత్ పూర్తి సమాచారం తెలుసుకొని వారి పక్షాన మధ్య వర్తిగాఉండి వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేయుటకు బాధ్యత వహించు నిమిత్తం బోద పాల్ రాజ్ కు డాక్టర్ పీటర్ నాయక్ అప్పగించినట్లు మీడియాకు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో నమ్మకంగా బాధితులకు సహాయం అందేల కృషిచేసిన బోద పాల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బానోత్ విజయలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 11,**

బీజేపీ సభ్యత్వ నమోదు కోసం కొత్తగూడెం క్లబ్ లో బుధవారం జరిగిన సమావేశానికి మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు గారు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఇందులో జిల్లా బీజేపీ అధ్యక్షులు కే వి రంగా కిరణ్,ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి , ఓటర్ నమోదు జిల్లా ప్రబారి శ్రీ వర్ధన్ రెడ్డి, సహ ప్రబారి రాజేష్, జిల్లా కన్వీనర్ పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్, తాటిపాము ఐలయ్య, ముసల య్య, బైరినిర్మల, మాజీ జిల్లా అధ్యక్షుడు కొదమ సింహం పాండురంగ చా ర్యులు, ముసుకు శ్రీని వాసరెడ్డి, కుంజా ధర్మ, పోడియం బాలరాజు, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్ మరియు రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు సభ్యత్వ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

### ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా ఇది ఎంతో ఆనందమని ఫరూక్ నగర్ మండల తాజామాజీ జెడ్పిటిసి పి. వెంకట్రాంరెడ్డి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పై హర్షం



**సి కే న్యూస్ :సెప్టెంబర్ 11:**సెప్టెంబర్ 17పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందనీ ఆ రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామం ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా ఇది ఎంతో ఆనందమని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలు తర్వాత ఇలాంటి నిర్ణయం తీసుకున్నందుకు ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి వర్షం ప్రకటించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొందనీ జిల్లాల్లో జెండా ఆవిష్కరణ చేసే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసిందనీ ప్రకటనలో పేర్కొన్నారు..

# నోబుల్ పార్క్ గణేష్ మండపం వద్ద పూజా కార్యక్రమం





- అనంతరం అన్న ప్రసాదం వితరణ
- అధిక సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు

**సి కే న్యూస్ : సెప్టెంబర్ 11:** షాద్ నగర్ మున్సిపాలిటీలోని రెండోవార్డ్ నోబుల్ పార్క్ లోని గణనాధునికి ఘనంగా పూజ నిర్వహణ అనంతరం అన్న ప్రసాదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌసర్ చెట్ల పావని నరసింహులు, భగవాన్ దాస్, చెట్ల శంకర్, శ్రీనాథ్, ఈశ్వర్, ఆంజనేయులు, చెట్ల వెంకటేష్, తిరుపతి గౌడ్, శ్రీనివాస చారి, రాము గౌడ్, ఆర్ వి రెడ్డి, విశ్వనాథ్, నరేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, మరియు,కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క అన్నప్రసాద కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# అసభ్య పదజాలంతో దూషించిన సొసైటీ చైర్మన్ పై చర్య తీసుకోవాలి



**నర్సింహులపేట సి కే న్యూస్ :**నర్సింహులపేట మండల కేంద్రంలో వ్యవసాయ బ్యాంకు దగ్గర గత 40 సంవత్సరాలు నుండి మర్రిచెట్టు ఉండగా దానిని ఆ కారణంగా కారణం లేకుండా తొలగించిన అధికారులు సొసైటీ చైర్మన్ రాము ఆ కారణంగా గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాస యాకయ్యను అసభ్య పదజాలంతో దూషించాడని వారిపై చర్యలు తీసుకోవాలని యాకయ్య కార్యకర్తలతో కలిసి కూలిన చెట్టు వ్యవసాయ సహకార బ్యాంకు దగ్గర విలేకరుల సమావేశం నిర్వహించారు. మంగళవారం చెట్టును అకారణంగా జెసిబి సాయంతో తొలగించారు ఇది ఎలా తొలగిస్తారని దానిని ఫోటో తీసి సామాజిక మాధ్యమాలలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు యాకయ్య పోస్ట్ చేశారు. తెల్లవారి బుధవారం వచ్చిన చైర్మన్ తీవ్రంగా ఆసభ్య పదజాలంతో యాకయ్యను 10 మందిలో దూషించారని చైర్మన్ హెూదాలో ఉండి సమాధానం చెప్పవలసిన అతను ఇలా చేయడం విడ్డూరమని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో యాకన్న మాట్లాడుతూ బాధ్యతగల పౌరులు ప్రశ్నించిన గొంతులపై ఇలా చేయడం బాధాకరమని తక్షణమే చర్యలు తీసుకోవాలని నన్ను దూషించినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ ,గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని యాదగిరి, వెంకన్న, మున్వర్, భాష ,నిమ్మల శీను, సతీష్ కుమార్ గౌడ్ ,అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక ఆధ్యాత్మిక పట్టణం - మంథని







సమాచారం : తంగెళ్ళశ్రీదేవిరెడ్డి

### మంథని పరిచయం:

తెలంగాణ రాష్టం పెద్దపల్లి జిల్లా మంథని ఒక చారిత్రక ఆధ్యాత్మిక గ్రామం..! గ్రామానికి
తూర్పున అటవీ ప్రాంతం.... పడమర రావులచెరువు దిఒక చిన్న సరస్సు... ఉత్తర భాగాన దక్షిణ గంగ అని పిలవబడే పవిత్ర గోదావరి... దక్షిణ భాగాన బొక్కలవాగు అని పిలవబడే చిన్న నది వాగీశ్వరి ఉంటుంది.

### వింధ్యాద్రి దక్షిణప్రాంతే విలసద్గౌతమీతటే

అంటే....వింధ్యపర్వతాలకు దక్షిణప్రాంతంలో విలసితమైన గౌతమీ(గోదావరి) నదీతీరంలో ఉన్న మంత్రకూటం...! తెలుగు, సంస్కృత గ్రంథాలలో, మంథని " మంత్రపురి " "మంత్రకూట " అని చెప్పబడింది.సహస్ర లింగాలు గ్రామమంతా చెల్లాచెదురుగా పడి ఉండటం వలన" మంత్రకూట సహస్ర లింగ స్థానం" అని పిలవబడింది. మంత్రకూట పదం మంత్రపురముగా మంథెన్నగా మంథెనగా .... ఆ తర్వాత మంథనిగా స్థిరపడింది. మంథని అంటే మజ్జిగ కుండ అని అర్ధంగా చెబుతారు. పాలు వెన్నలా...వేద మంత్రాలు మథనమయ్యేవి కాబట్టి మంథని అనే పేరు మంత్ర-మథనం నుండి వచ్చిందనేది వివరణ.

ప్రాచీన కాలంలో మంథని విద్యాపీఠాలు భారతదేశ అంతట ప్రసిద్ధి చెంది ఉండేవి. మంథని ప్రాంతానికి చెందిన వేదపండితులను ఘనాపాఠిలు అని పిలిచేవాళ్ళు. వీరు వేద, తర్క వ్యాకరణ, మీమాంస, జ్యోతిష్య, ఛందశ్శాస్త్రములలో నిష్టాతులై వేలసంఖ్యలో ఉండేవారు.

మంత్రకూటమి వేదవిద్యా వైదుష్యాన్ని ప్రశంసించిన ఆది శంకరాచార్యులు (క్రీ.శ. 788-820) మంత్రకూటం నామ సార్థకతను గమనించి దీనిని ధర్మపీఠంగా గుర్తించారు.

పురాతన విగ్రహాలతో గ్రామం మొత్తం నిండి ఉంటుంది. చాలా విగ్రహాలు శిథిలమై పోయినప్పటికీ ఆధ్యాత్మిక శోభ సజీవంగా అలరాడుతూనే ఉన్న మంథని అధిష్టాన దేవుడు శివుడు.

### ఆగమశాస్త్రంలో మంథని

ఆగమ శాస్త్రం ప్రకారం 'నవఫలక సూత్రం' ద్వారా మంథని గ్రామం నిర్మించబడింది . గ్రామం చుట్టూ అష్టదిక్కులా 'గ్రామ పాలకులుగా ఎనిమిది 'జ్యోతిర్లింగాలు' ప్రతిష్టించబడ్డాయి. పూర్వం కరువు కాటకాలు రాకుండా, పాడి పంటలతో గ్రామం సురక్షితంగా ఉండాలని ఊరు మూలల్లో శివలింగాల ఏర్పాటు చేసి రక్షణ కల్పించారనేది చారిత్రక కథనం. అయితే అన్ని లింగాలకు పూజలు లేవు. స్థానికంగా ప్రజలు వాటిని "బోడ లింగాలు" అని పిలుస్తుంటారు.

### బ్రహ్మ పురాణంలో మంథని

బ్రహ్మ పురాణంలో మంథని "మన్యుతీర్థ' 'మన్యుపుర' అని పేర్కొనబడింది..

గోదావరి నది ఒడ్డున ఉన్న ప్రాంతంలో తపస్సు చేసుకుంటున్న ఋషులను రాక్షసులు ఇబ్బంది పెట్టేవాళ్ళు. రాక్షస పీడన విముక్తి కోసం ఋషులు శివుడిని ప్రార్థించారు. ఋషులు కోరిక మన్నించి శివుడు రాక్షసులను నాశనం చేయడానికి రుద్ర సమానుడైన మన్యుడిని సృష్టించాడు.కాబట్టి ఈ ప్రాంతం మన్యుపుర లేదా మన్యుతీర్థంగా పిలువబడింది.

### స్కంద పురాణంలో మంథని

స్కందపురాణం ప్రకారం "మంత్రకూట" అనేది గౌతమఋషి ఆశ్రమం. గౌతమి అని పిలవబడే గోదావరి నదికి కుడి ఒడ్డున 40 కి.మీ.ల దూరంలో ఉంటుంది . వేదమంత్రాలు నేర్చుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఋషులు 'గౌతమాశ్రమానికి' వచ్చేవారు.

మంత్ర = వేద మంత్రాలు

కుట = కేంద్రం

ఈ విధంగా ఈ ప్రదేశాన్ని మంత్రకూట అని పిలుస్తారు.

### శివపురాణంలో మంథని

"శివ పురాణం" గౌతమాశ్రమం కథను ప్రస్తావిస్తుంది. ఈ కథ ప్రకారం....దండకారణ్యంలో ఋషులకు నీటి కరువు ఏర్పడుతుంది. అప్పుడు గౌతముడిని సంప్రదించి తమ సమస్యను మొరపెట్టుకుంటారు. గౌతముడు వరుణుడిని ప్రార్థిస్తాడు. నీటి నిలువ కోసం ఋషులు గౌతమాశ్రమం ప్రాంతంలో చెరువు తవ్వుతారు.ప్రస్తుతం ఈ చెరువు గోదావరి ఒడ్డున గౌతమేశ్వరాలయానికి ఆగ్నేయ దిశగా ఒక మడుగు రూపంలో ఉంటుంది.

### మంథని సామాజిక రాజకీయ చరిత్ర

చాళుక్యులు,కాకతీయులు,వెలమరాజులు,కులీకుతుబ్షాలు,బహమనీపాలకులు, అసఫ్జాహీలు
మంథని ప్రాంతాన్ని పాలించారు.

ఈ ప్రాంతం మొత్తం పురాతన శిల్పాలు ఆలయాలు కనిపిస్తాయి. పూర్వకాలం నుండి ఇక్కడ వెలిసిల్లిన వివిధ మతాలు, సంస్కృతులు , తమ ఆనవాళ్ళను కోల్పోలేదు. . శైవ, వైష్ణవ, జైన, మతాల జాడలు బలంగా ఉన్నాయి.

మంథనిలో , పరిసర ప్రాంతాల్లో జైనుల జాడల్ని నిరూపిస్తూ జైన గుహలు, జైన శిల్పాలు, నేటికిని దర్శనం ఇస్తున్నాయి.

మంత్రకూటంలో
7 - 8 శతాబ్దాలకు చెందిన నాలుగు గుహాలయములు మంథని మండలములోని అడవి సోమనపెల్లి గుట్టపై మానేరునదికి ఎదురుగా చెక్కబడినాయి. వీటిని అంబగుళ్ళు అంటారు. ఇవి జైన గుహాలయాలు.. బౌద్ధమతం కూడా ఇక్కడ ఉన్నట్టు జాడలున్నా ఎక్కువ ఆధారాలు లభించలేదు.

నిజానికి దేవాలయముల నిర్మాణము ఈ ప్రాంతంలో వేములవాడ చాళుక్యులతో
ఆరంభమైందని చెప్పవచ్చు

ప్రాచీన మంత్రకూట చరిత్ర మాత్రం 10వ శతాబ్దం తర్వాత వెలుగు చూసింది.

పొలవాస రాజధానిగా పాలించిన రెండవ మేడరాజు సోదరుడైన గుండరాజు ....12 వ శతాబ్దపు ప్రథమార్ధ భాగములో గణపతి దేవుడి తాత రెండవ ప్రోలరాజు కాలంలో మంత్రకూటము( మంథని )రాజధానిగా పాలించాడు. గంగాపురం శిలాశాసనం ప్రకారం కళ్యాణి చాళుక్యచక్రవర్తి భూలోకమల్లదేవుడి సామంతుడు.

పొలవాస రెండవ మేడరాజు, నగునూరు దొమ్మరాజు, రామగుండం ఏడరాజులకు మంథని గుండరాజు సమకాలీనుడు. వీళ్ళంతా గోదావరి దక్షిణ ప్రాంతము పాలించారు .

1138-1140 మధ్యకాలములో మంథని, రామగుండం ప్రాంతాలు కాకతీయ రాజ్యంలో అంతర్భాగమైనాయి. కళ్యాణి చాళుక్యుల, పొలవాస ప్రభువుల, కాకతీయుల కాలములో 11-12 శతాబ్ద కాలాల్లో లో వెలసిన దేవాలయములు ఈ ప్రాంతంలో ఉన్నాయి.

కాకతీయ గణపతిదేవుని సేనానులు గుండరాజును ఓడించిన తర్వాత కాకతీయ వైభవం ప్రారంభమైనది. కాకతీయ గణపతి దేవచక్రవర్తికి, రుద్రమదేవికి, రాజ..మత.. యోగ...దీక్షా గురువైన విశ్వేశ్వర శివాచార్యులు ఇతడిని విశ్వేశ్వర శంభూచార్యులు అని కూడా పిలుస్తారు. మంత్రకూటము, కాళేశ్వరము, చంద్రవెల్లి (సందరెల్లి), ఖమ్మంపెల్లి మొదలగు ప్రాంతాల్లో ఇతడు దేవాలయములు కట్టించి మతములను కట్టించి వాటి నిర్వహణకై దానములు కూడా ఇచ్చాడు.

దేవగిరి మాహారాజైన మహాదేవుడు తనను తరుముతున్న రాణి రుద్రమదేవికి మంత్రకూటం దగ్గర లొంగిపోయాడు . ఇక్కడ నదిలో రుద్రపాదాలు ప్రాంతంలో రాతిగుండ్ల మీద చెక్కబడి ఉన్న వీరుల శిల్పాలు , ఏనుగులు, గుర్రాలు మొదలగు యుద్ధ సైన్యానికి సంబందించిన చిహ్నాలు ఇక్కడి రాజకీయ చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలి ఉన్నాయి..

### మంథనిలో ఆలయ సముదాయం

చాళుక్యులు, కాకతీయులు, పాలించిన మంథనిలో, పరిసర ప్రాంతాల్లో శిథిలమైన పురాతన దేవాలయాలు, విగ్రహాలు మంథని గత వైభవానికి నిదర్శనంగా కనిపిస్తాయి.. దేవాలయాలు దాదాపు 20 పైగా ఉన్నాయి. విగ్రహాలు చిహ్నాలు మాత్రం వేలాదిగా ఉన్నాయి. ఆలయాల్లో కొన్ని ఉనికిని కోల్పోయి చరిత్రగా మాత్రమే మిగిలిపోయాయి. కొన్ని ఆలయాలు అవశేషాలుగా మిగిలి ఉన్నాయి.

మరికొన్ని ఆలయాలు శిథిలావస్థకు చేరుకొని ఉన్నాయి. ఇంకో జ్ఞానయాలు నిత్య పూజలతో వర్ధిల్లుతున్నాయి.

1. మహాగణపతి దేవాలయం
2. గౌతమేశ్వర దేవాలయం
3. భిక్షేశ్వర దేవాలయం
4. శైలేశ్వర స్వామి దేవాలయం
5. సిద్దేశ్వర స్వామి దేవాలయం
6. చంద్రవెల్లి శివాలయం
7. ఉమామహేశ్వర ఆలయం
8. ఖమ్మంపెల్లి విశ్వనాథదేవర
9. త్రినేత్ర ఆలయం
10. ఓంకారేశ్వర స్వామి దేవాలయం
11. కేశవదేవ ఆలయం
12. ..మహాదేవ ఆలయం
13. గోపీజన వల్లభ ఆలయం
14. లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం
15. వరదరాజ ఆలయం
16. కోదండ రామాలయం
17. హనుమాన్ దేవాలయం
18. మహాలక్ష్మి అమ్మ వారి దేవాలయం
19. సరస్వతి ఆలయం
20. కళింగదేవి విగ్రహం
21. పంచాయతన ఆలయం
22. దత్తాత్రేయ ఆలయం

### మహాగణపతి దేవాలయం

మంథని ప్రాంతం ఆలయ సమూహాలకు నిలయం.

ఇక్కడ ఉన్న అనేక ఆలయాల్లో మంథని తమ్మిచెరువు కట్ట వీధిలో ఉన్న శ్రీ మహాగణపతి దేవాలయం ఒకటి.ఈ ఆలయాన్ని 100 సంవత్సరాల క్రితం నిర్మించినప్పటికీ.... ఆలయంలో ప్రతిష్టించిన అష్టభుజి గణపతి విగ్రహం అతి ప్రాచీనమైనది.

చారిత్రక వివరాల ప్రకారం అడవి సోమన్ పల్లి మానేరు వాగు వద్ద దట్టమైన అడవిలో ఉన్న అనేక గణపతి విగ్రహాల సముదాయం నుండి ఒక విగ్రహాన్ని మంథని తీసుకొని వచ్చి ఊరికి ఉత్తరంగా ఈశాన్య ప్రాంతంలో ప్రతిష్టించారు.

సంకట హర చతుర్థికి వినాయక చవితికి ఇక్కడ విశేషమైన పూజ కార్యక్రమాలు జరుగుతాయి..

### గౌతమేశ్వర దేవాలయం

రామాయణంలోని అహల్య భర్త గౌతమ ఋషి. వీరు తన పొలంలో మేస్తున్న అవును దర్భతో అదిలిస్తే, ఆ అవు చనిపోయిందని, గౌతముని గోహత్యాపాతకం పోగొట్టిన ఇక్కడి గోదావరి నది గౌతముని పేరు కలుపుకుని గౌతమి అయిందంటారు

గౌతమ మహర్షి శివలింగాన్ని ప్రతిష్ఠించడం వల్ల గౌతమేశ్వరాలయం అనే పేరు వచ్చిందని, గౌతమ మహర్షి తపస్సుకు మెచ్చి శివుడే స్వయంభువుగా వెలశాడని, రెండు విధాలా కథనాలు ప్రచారంలో ఉన్నాయి.

పూర్వం ఈ ప్రాంతంలో వేదాలు అభ్యసించబడేవి. ఆ వేద ఘోష ఇప్పటికీ అక్కడి పకృతిలో అంతర్లీనమై ఉందని భక్తుల విశ్వాసం ..!

రెండవ ప్రతాపరుద్రచక్రవర్తి ( 1289ది1323) కాలములో, 13 వ శతాబ్దపు చివరి భాగములో ఎర్ర ఇసుకరాయితో నిర్మింపబడిన గౌతమేశ్వర ఆలయం త్రికూటాలయంగా శిల్పకళ ప్రాధాన్యతతో నిర్మించబడింది. శివలింగం 1.25 మీటర్ల ఎత్తులో నల్ల రాతితో తయారు చేయబడి ఉంటుంది.ఈ ఆలయం దక్షిణ ముఖాన్ని కలిగి ఉన్నది. నిర్మాణశైలి హనుమకొండని వేయి స్తంభాలగుడిని పోలిఉన్నది. . ఆలయ గోడల నిర్మాణశైలి గణపురం దేవాలయపు గోడలను పోలి ఉన్నాయి..

### భిక్షేశ్వర దేవాలయం

వారణాసిలోని విశ్వేశ్వరుడి ఆలయంలాగే , మంథని బిక్షేశ్వర స్వామి ఆలయంలో కూడా శివలింగం పశ్చిమాభిముఖంగా ఉంటుంది. ఇక్కడ ద్వారపాలకునిగా హనుమంతుడు ఉన్నాడు. ఇక్కడ బిక్షేశ్వరునికి అభిషేకం చేసి, జోలె పట్టి బిక్ష వేడుకుంటే అష్టభోగాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. జోలె సేవలో ఏటా వేలాది భక్తులు తరిస్తుంటారు.

భిక్షేశ్వరస్వామి గుడి బయట జైనశిల్పాలు జైన మత జాడలకు నిదర్శనాలుగా కనిపిస్తాయి.

శీలేశ్వర స్వామి దేవాలయం (శైలేశ్వర)
సిద్దేశ్వర స్వామి దేవాలయం

ఎత్తైన ప్రదేశంలో ఉన్న విశాల ఆవరణలో రెండు శివాలయములు ఉన్నాయి. ప్రఖ్యాతమైన గౌతమేశ్వర ఆలయం కంటే కూడా ఈ ఆలయాలు ప్రాచీనమైనవి. వాటిలో ఒకటి శైలేశ్వర స్వామి దేవాలయం. రెండవది సిద్దేశ్వర స్వామి దేవాలయం.

కాకతీయ గణపతి దేవుడి తాత రెండవ ప్రోలరాజు ( 1116 - 1157) వద్ద శీలప్ప,సిద్దప్ప అనే యోధులు సేనానులుగా పని చేసేవారు. వీరు మంత్రకూటం ప్రాంతాన్ని పాలిస్తున్న చాళుక్యుల సామంత రాజు గుండరాజు పై దండయాత్ర జరిపి విజయం సాధించారు. ఈ విజయానికి సూచికగా తమ పేరిట శీలేశ్వర, సిద్దేశ్వర దేవాలయములను పన్నెండవ శతాబ్దపు ప్రథమార్థములో నిర్మించారు.

### శీలప్ప తన పేరిట శీలసముద్రం అనే ఒక చెరువును కూడా తవ్వించాడు.

ఈ రెండు ఆలయాలు 1942 వ సంవత్సరం వరకు శిథిలావస్థలోనే ఉన్నాయి. గర్భగృహము, అంతరాళము, ముఖమంటపములతో ఉన్న ఆలయాలను 1942లో మంథని వాస్తవ్యుడు లోకరామన్న పునరుద్ధరించి నిత్య పూజలు ప్రారంభించాడు.

### చంద్రవెల్లి శివాలయం

మంథనికి ఆగ్నేయ దిశలో 16 కి.మీ. దూరంలో మానేరు నది ఒడ్డున సందరెల్లి గ్రామం ఉన్నది. అసలు పేరు బయ్యలదేవిచంద్రవల్లి.గణపతిదేవుని తల్లి బయ్యలదేవి పేరుమీద మనుగడ సాగించిన బయ్యలదేవిచంద్రవల్లి గ్రామం కాలక్రమంలో వ్యవహారంలో సందరెల్లిగా మారిపోయింది.

కాకతీయ శిల్ప కళాశైలిని చాటుతున్న శివాలయం మానేరు నది ఒడ్డున అడవిలో ఏకాంత ప్రదేశంలో
ఆలనా పాలనా కరువై శిథిలావస్థలో ఉన్నది. కాగా పూర్వం ఇక్కడ ఐదు శివాలయాలు ఉండేవి అని స్థానికంగా కథనాలు వినిపిస్తాయి.

కాకతీయ గణపతి దేవుడు రుద్రమదేవిల దీక్షా గురువు విశ్వేశ్వర శివాచార్యులవారు కాళేశ్వరము, మంత్రకూటము, ఖమ్మంపల్లి, తదితర ప్రాంతాల్లో శివాలయములను మఠాలు నిర్మిస్తూ ఈ చంద్రవెల్లి
ప్రాంతంలో శివాలయం కూడా నిర్మించినట్టుగా చరిత్ర చెబుతున్నది.

### ఉమామహేశ్వర ఆలయం :

కాకతీయ మొదటి ప్రతాపరుద్రుడి తమ్ముడు మహాదేవ చక్రవర్తి కూతురు, కాకతీయ గణపతి దేవుని సోదరి, కుందమాంబ ఓరుగల్లు పరిధిలోని నిడిగొండలో వేయించిన క్రీ.శ. 1219 నాటి శాసనములో మంత్రకూటములో ఉమామహేశ్వర దేవాలయము, కాళేశ్వరములో అర్థనారీశ్వర దేవాలయము నిర్మించినట్లు చెప్పబడింది "

### ఖమ్మంపెల్లి విశ్వనాథదేవర

గణపతిదేవుని గురువైన విశ్వేశ్వర శివాచార్యులు కాళేశ్వరము, మంత్రకూటము, చంద్రవెల్లి, తదితర ప్రాంతాల్లో శివాలయములను మఠాలు నిర్మిస్తూ ఈ
ఖమ్మంపల్లి ప్రాంతంలో విశ్వనాథదేవర ఆలయం నిర్మించినట్టుగా చరిత్ర చెబుతున్నది.

కాకతి గణపతిదేవుడి శిలాస్తంభ శాసనమొకటి శివాలయము ముందు ఉన్నది. ఖమ్మంపెల్లి విశ్వనాథ దేవరకు విశ్వేశ్వర శివాచార్యులు భూదానములొసంగినట్లు ఈ శాసనం పేర్కొంటున్నది.

### త్రినేత్ర ఆలయం

కాకతీయ మొదటి ప్రతాప రుద్రదేవుని మంత్రి, నగునూరు పాలకుడైన వెల్లంకి గంగాధరుడు మంత్రకూటములో క్రీ.శ. 1171లో తినేత్రుడి ఆలయం నిర్మించాడు. ఈ సందర్భంగా వెల్లంకి గంగాధరుడు వేయించిన నగునూరు శిలా స్తంభ శాసనము ప్రస్తుతము కరీంనగరము జిల్లా కలెక్ట నివాస గృహం ఆవరణలో ఉన్నది.

### ఓంకారేశ్వర స్వామి దేవాలయం

తమ్మి చెరువుకట్ట సమీపంలో ఓంకారేశ్వరస్వామి దేవాలయం .ఉంటుంది. శివుడు లింగాకృతి లో కొలువై ఉన్నాడు.

### కేశవదేవ ఆలయం

### మహాదేవ ఆలయం

12 వ చివరార్థంలో లేదా 13వ శతాబ్దం ప్రథమార్థంలో కాకతీయుల ప్రాపకం పొందిన.... కాకతీయ గణపతి దేవుని మరో రాజగురువైన మంచిభటోపాధ్యాయుడు కేశవ దేవ, మహాదేవ ఆలయములను నిర్మించాడు. ఈ సందర్భంగా శాసనం కూడా వేయించాడు.ఈ శాసనములో మంత్రకూటము మంథెన రెండు విధాలుగా పేర్కొనబడింది. ప్రసిద్ధ చరిత్రకారుడైన డి.సి . సర్కార్ వివరణ ప్రకారం మంచిభటోపాధ్యాయుడుని మంచనార్యుడు అని కూడా పిలుస్తారు



డాక్టర్.తంగేళ్ళ శ్రీదేవి రెడ్డి
ప్రముఖ రచయిత్రి

### గోపీజన వల్లభ ఆలయం

చరిత్రకారుడు డిసి సర్కార్ పరిశోధన ప్రకారం....బీహార్ రాష్ట్రం గయ పుణ్యక్షేత్రంలో ఉన్న ప్రతాపరుద్రుడి శాసనములో "మంత్రకూట గోపీజనవల్లభాయ నమః " పదాలు ఉన్నాయి. మంథనిలోని 1199 శాసనములో కూడా ఇవే పదాలు ఉన్నాయి.

ఇందుకు కారణం... కాకతీయ మొదటి ప్రతాపరుద్రుడు తన తండ్రి రెండవ ప్రోలరాజు పేరిట రాజ గురువగు మల్లికార్జున సూరి ద్వారా కాశి గయ క్షేత్రాలలో పూజలు నిర్వహించాలని సంకల్పించాడు. ఈ ప్రకారం ప్రతాపరుద్రుడి ఆదేశం మేరకు మల్లికార్జున సూరి సతీ సమేతంగా కాశీ ది గయా పుణ్యక్షేత్రములు దర్శించి తమ రాజు పక్షాన శ్రాద్ధకర్మల పూజలు జరిపించడం జరిగింది.. సందర్భాన్ని పురస్కరించుకొని ... మల్లికార్జున సూరి అర్ధాంగి గౌరి గయలో ప్రతాపరుద్రుడు పేరిట ఒక శాసనము వేయించింది. ఆమె వేయించిన శాసనంలోనే మంత్రకూట గోపీజనవల్లభ దేవర ప్రసక్తి ఉన్నది..

గయాశాసనానికి సంబంధించిన శాసనం మంథని తమ్మచెరువుకట్ట కింద ఆంజనేయస్వామిగుడిలో వుంది. ఈ రెండు శాసనాలలో 'మంత్రకూట గోపీజన వల్లభాయ నమః' అని సమానంగా వుంది. దీనినిబట్టి గోపాలకృష్ణుని గుడి మంథనిలో వుండేదని చెప్పవచ్చు.ప్రస్తుతం ఈ ఆలయం ఆనవాళ్లు లేవు.

కాకతి ప్రతాపరుద్రదేవుడు ( 1163ది1196) మంత్రకూటాన్ని గోపాలస్వామి అనే బ్రాహ్మణునికి అగ్రహారంగా దానమిచ్చాడట. ప్రతాపరుద్రుని గురువు మల్లికార్జునసూరి ఈ మంత్రకూట వాస్తవ్యుడే.. కాకతీయ గణపతిదేవుని (1199ది1162) మరో రాజగురువైన మంచిభటోపాధ్యాయుడు మంత్రకూటపు గోపీజనవల్లభ దేవరకు ఒక తోటను దానంచేశాడు.

### లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం

ఆలయం సుమారు 350 సంవత్సరాల నాటిది. 17 శతాబ్ద కాలం నాటిది. మూలవిరాట్టు లక్ష్మీనారాయణుడు వీణవంక నుండి చింతపండు తీసుకువెళ్తున్న ఎద్దుల బండ్లలో మంథనికి వచ్చారని కథనం. ఈ ప్రకారం కరీంనగర్ జిల్లా వీణవంకలో జరిగే సంతలో చింతపండు కొనడానికి మంథని వ్యాపారులు వెళ్ళేవారు. అలా వెళ్తున్న క్రమంలో ఒకరోజు ఒక వృద్ధుడు ఒక చింతపండు బండిని
ప్రయాణ సహకారం ( %శ్రీఅట్% ) అడిగాడు. కొంత దూరం వెళ్ళాక వృద్ధుడు కనబడలేదు లక్ష్మీనారాయణ స్వామి విగ్రహం కనబడింది. ఆ విధంగా ఆ విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రస్తుతం ఉన్న ఆలయంలో ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది.

లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం కంటే ముందు ఇక్కడ వరదరాజస్వామి వారి ఆలయముండేదట .

ఈ వరదరాజుల స్వామి అనుమతి మేరకే లక్ష్మీనారాయణ స్వామి మంథని చేరుకున్నాడు అనేది కూడా ప్రచారంలో ఉన్న కథనం.

### వరదరాజ ఆలయం

మంథని పట్టణంలో లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం కంటే ముందు ఇక్కడ శ్రీ భూ సమేత వరదరాజస్వామి వారి ఆలయముండేదట .

ఈ వరదరాజుల స్వామి అనుమతి మేరకే లక్ష్మీనారాయణ స్వామి మంథని చేరుకున్నాడు అనేది కూడా ప్రచారంలో ఉన్న కథనం.

### కోదండ రామాలయం

ప్రతి శ్రీరామ నవమికి ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి.

### హనుమాన్ దేవాలయం

స్థానిక తమ్మి చెరువు ప్రక్కనున్న హనుమాన్ దేవాలయం ఉంది.

బల్లెర హనుమంతుని గుడి పరిసరాల్లో జైనుల బావులు ఉన్నాయి.

కాకతీయుల మొదటి ప్రతాపరుద్రుడు కాలం నాటి గయాశాసనానికి సంబంధించిన శాసనం మంథని తమ్మచెరువుకట్ట కింద ఆంజనేయస్వామిగుడిలో వుంది. ఈ రెండు శాసనాలలో 'మంత్రకూట గోపీజన వల్లభాయ నమః' అని సమానంగా వుంది. దీనినిబట్టి గోపాలకృష్ణుని గుడి మంథనిలో వుండేది..

మంథనిలోని గయ శాసనము 1199 నాటిది. ఇది గణపతి దేవుని కాలంలో వేయించి ఉండవచ్చు.

### మహాలక్ష్మి అమ్మ వారి దేవాలయం

గోదావరి తీరానికి సమీపంలో కాకతీయుల కాలంలో స్వయంభుగా వెలసిన మహాలక్ష్మి అమ్మవారికి ఆలయం నిర్మించబడింది. 800 సంవత్సరాల క్రితం రెండవ ప్రతాపరుద్రుడి కాలంలో తామరపూల కొలనులో ఉన్న అమ్మవారి ఉనికి గురించి ఒక వేద పండితునికి స్వప్న దర్శనం జరిగిందట. వెంటనే ఆ వేద పండితుడు గ్రామస్తుల సహకారంతో అమ్మవారి విగ్రహాన్ని వెలికితీసి ఆలయాన్ని నిత్య పూజలు ప్రారంభించడం జరిగిందట. అమ్మవారి విగ్రహం దొరికినట్టుగా చెబుతున్న తామరకొలను ఇప్పటికీ ఉన్నది. ఆ కొలనులో పోసే తామర పువ్వులను నిత్యం అమ్మవారికి అర్పించుకోవడం ప్రత్యేకత.

### సరస్వతి ఆలయం

### కళింగమాత విగ్రహం

గ్రామాలను పాడి పంటలను కాపాడడానికి ఊరిబయట అమ్మదేవతలను ప్రతిష్టించుకునే సంప్రదాయం ప్రాచీనమైనది. మంథనికి నైరుతి దిశలో మంథని ప్రభుత్వ అతిథి గృహం వద్ద గ్రామం బయట అమ్మదేవతగా 'కళింగమాత' సౌమ్య రూపినిగా నిలిచిఉన్నది.బాదామీచాళుక్యుల కాలం నుంచి సప్తమాతృకలలో కనిపించే చాముండ భీకరస్వరూపాన్ని సౌమ్యరూపంలోనికి మార్చినట్టుగా కొత్త తెలంగాణ చరిత్ర అభిప్రాయపడుతున్నది..

ఈ దేవత అర్ధనగ్న దేహంతో ద్విభుజిగా ఉన్నది.. తలపై కరండమకుటం....మెడలో గ్రీవ, ఉపగ్రీవ హారాలు.... చెవులకు కుండలాలు, దండరెట్టలకు కేయూరాలు... మణికట్లమీద కంకణాలు...కాళ్ళకు పాంజీబులతో , సుఖాసనంలో కూర్చుని వుంది . యజ్ఞోపవీతం... నక్క వాహనం ఉన్నది.

మహేంద్రగిరి మొదలుకొని గోదావరి వరకు విస్తరించిన ప్రాంతాన్ని కళింగము లేక త్రికళింగంగా పేర్కొంటున్నారు కాబట్టి..మన భూభాగం త్రికళింగం కనుక ఈ దేవతకు కళింగమాతగా పేరుపెట్టివుంటారనే అభిప్రాయం కూడా కొత్త తెలంగాణ చరిత్ర వినిపిస్తున్నది.

### పంచాయతన సంప్రదాయం

మధ్యయుగ భారతదేశంలో ప్రజాదరణ పొందిన సనాతన ధర్మంలోని ఒక సంప్రదాయం పంచాయతన . గణేశుడు , ఆదిశక్తి , శివుడు , విష్ణువు, సూర్యుడు, పంచాయతనంలో
రూపాలు. శైవ వైష్ణవ సంస్కృతితో విరాజిల్లిన మంథనిలో పంచాయతన సంప్రదాయం ఒక చారిత్రక విశేషం.